


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 19-01-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 110 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## టాయిలెట్ల నిర్వహణ అనేది
# ప్రాధాన్యతా అంశం

### ఫిబ్రవరి ఒకటి నుంచి అన్ని పాఠశాలలు తెరిచే యోచన
### నాడు-నేడు పనుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు
### విద్యాసంస్థల్లో విప్లవాత్మక మార్పులు
### విద్యాశాఖ అధికారులతో సీఎం జగన్ సమీక్ష



తాడేపల్లి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యాశాఖ అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. స్కూళ్లలో టాయిలెట్స్ నిర్వహణ, విద్యార్థుల హాజరు కోసం మొబైల్ యాప్‌పై సమీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్, పట్టణాభివృద్ధి, పురపాలకశాఖ కార్యదర్శి వై శ్రీలక్ష్మి, గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి కాంతిలాల్ దండే, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ వి చినవీరభద్రుడు, సర్వశిక్షా అభియాన్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె వెట్రిసెల్వి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "టాయిలెట్ల నిర్వహణ అనేది ప్రాధాన్యతా అంశం. టాయిలెట్లు లేకపోవటం, ఉన్నవాటిని సక్రమంగా నిర్వహించకపోవటం వల్ల.. చాలావరకు స్కూళ్లకు పిల్లలు పోలేని పరిస్థితి నెలకొంది. ఉత్తమ నిర్వహణ విధానాల ద్వారా పరిశుభ్రమైన టాయిలెట్లను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలి. ఎప్పుడు మరమ్మతు వచ్చినా వెంటనే బాగుచేసేలా చర్యలుండాలి. టాయిలెట్ల క్లీనింగ్‌పై కేర్‌టేకర్లకు అవగాహన కల్పించాలి. విద్యాసంస్థల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. నాడు-నేడు ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. ఇంగ్లీష్ మీడియం ద్వారా అందుబాటులోకి నాణ్యమైన విద్య. విద్యార్థులకు పోషకాహారం కోసం గోరుముద్ద అమలు చేశాం" అని అన్నారు.

# ఉత్తరాంధ్ర పారిశ్రామిక ప్రగతిపై సీఎం ప్రత్యేక దృష్టి

### పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి



విశాఖపట్నం : 19న విజయనగరం, 20న విశాఖపట్నం జిల్లాల్లో మంత్రి మేకపాటి రెండు రోజుల పర్యటన పరిశ్రమల స్థాపన, పెట్టుబడుల ఆకర్షణలో వేగం కోసం కసరత్తు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి సహా జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పారిశ్రామికవేత్తలతో భేటీ అమరావతి, జనవరి, 18బీ పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా మరో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న మూడు ప్రాంతాల్లో సమగ్రాభివృద్ధి, సమానాభివృద్ధి దిశగా సాగుతున్నారు. 19వ తేదీ మంగళవారం, 20వ తేదీన బుధవారం ఆయన ఉత్తరాంధ్ర పర్యటనకు సన్నద్ధమయ్యారు. ముఖ్యమంత్రి

ఆలోచనలను ఆచరణలో పెడుతూ ఉత్తరాంధ్రలో పరిశ్రమల స్థాపన, పెట్టుబడుల ఆకర్షణకు ప్రాధాన్యతనిస్తూ విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో పర్యటించనున్నారు. అందులో భాగంగా ఆయా జిల్లాలకు సంబంధిచిన ఇన్ ఛార్జ్ మంత్రులు, జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు, పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల శాఖ అధికారులందరితో కలిసి

సమావేశమై ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ చర్చించనున్నారు. స్థానికంగా పరిశ్రమలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు, భూముల కేటాయింపులో పారదర్శకత, పారిశ్రామికవేత్తలకు క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలన్నింటిపై సమగ్ర చర్చ జరపనున్నారు. అన్నింటినీ ఒకే తాటిపైకి తెచ్చి..వేగం, పారదర్శకతకు పెద్దపీట వేసే వ్యూహంతో పరిశ్రమల శాఖ మంత్రి ముందడుగు వేస్తున్నారు.

# డీజీపీపై అనుచిత వ్యాఖ్యలు సోమువీర్రాజు స్థాయికి తగదు

### మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



అనంతపురం: ఆలయాలపై దాడుల కేసులకు సంబంధించి రాష్ట్ర డీజీపీ గౌతమ్ సవాంగ్‌పై సోమువీర్రాజు చేసిన అనుచిత వ్యాఖ్యలపై మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. డీజీపీ స్థాయిలో ఉన్న వ్యక్తిపై నిరాధారమైన ఆరోపణలు చేయడం సోమువీర్రాజు స్థాయికి తగదని హితవు పలికారు. జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న ఆయన.. బాధ్యతగా ప్రవర్తించాలని సూచించారు.

ఆలయాలపై దాడులకు పాల్పడిన టీడీపీ, బీజేపీ కార్యకర్తలపై కేసులు నమోదు చేయటం డీజీపీ చేసిన తప్పా అని మంత్రి బొత్స ప్రశ్నించారు. విధి నిర్వహణలో భాగంగా పోలీసు వ్యవస్థ తమ పని తాము చేసుకుంటూ పోతుంటే.. ప్రతిపక్ష పార్టీలు ఏకంగా డీజీపీనే టార్గెట్ చేయడం వారి బరితెగింపుకు

తరువాయి 2లో..

# రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

### - విధిగా హెల్మెట్, సీటు బెల్టులు ధరించాలి - చట్టాలను అతిక్రమించరాదు
### - రోడ్డు భద్రతా మాసోత్సవాలను ప్రారంభించిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. 32వ జాతీయ భద్రతా మాసోత్సవాలను జిల్లా తరపున కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ తో కలసి మంత్రి సోమవారం ప్రారంభించారు. గతంలో ఒక వారం రోజుల పాటు రోడ్డు భద్రతా వారోత్సవాలను చేసేవారని, ప్రస్తుతం రోడ్డు భద్రతా మాసోత్సవాలను జరుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తే ప్రమాదాలు నివారణకు అవకాశం ఉంటుందన్నారు. స్కూల్ లు, కళాశాలల ప్రిన్సిపాల్ లతో అధికారులు ఒక సమావేశం ఏర్పాటుచేసి వారిలో అవగాహన కల్పించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లేకుండా చూడాలని, హెల్మెట్ లను విధిగా ధరించాలని చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎన్.జి.ఓ.లు మాసోత్సవాల్లో పాల్గొన్నాలన్నారు. వేగం కంటే ప్రాణం మిన్నా, ప్రతి ఒక్కరూ పాటించాలని

తరువాయి 2లో..

# నేడు ఢిల్లీ వెళ్లనున్న సీఎం జగన్



తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం మధ్యాహ్నం ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సీఎం వైఎస్ జగన్ భేటీ కానున్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించే అవకాశం ఉంది.




# ఏపీలో కొత్తగా 81 కరోనా కేసులు



అమరావతి: ఏపీలో కొత్తగా 81 కరోనా కేసులు నమోదయ్యాయి. ఒక్కరోజు వ్యవధిలో 27,861 నమూనాలను పరీక్షించగా తాజా కేసులు నిర్ధారణ అయ్యాయి. దీంతో రాష్ట్రంలో కొవిడ్ కేసుల సంఖ్య 8,86,066కి చేరింది. ఈ మేరకు రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ బులెటిన్ విడుదల చేసింది. 24 గంటల వ్యవధిలో కరోనా చికిత్స పొందుతూ విశాఖపట్నం జిల్లాలో ఒకరు మృతిచెందారు. దీంతో రాష్ట్రంలో కొవిడ్‌తో మరణించిన వారి సంఖ్య 7,141కి చేరింది. ఒక్కరోజు వ్యవధిలో 263 మంది కరోనా నుంచి పూర్తిగా కోలుకోగా.. ప్రస్తుతం రాష్ట్రంలో 1,713 యాక్టివ్ కేసులున్నాయి. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 1,26,04,214 పరీక్షలు నిర్వహించినట్లు ప్రభుత్వం బులెటిన్‌లో పేర్కొంది.

# ప్రోటోకాల్ పాటించడం లేదు : ఎమ్మెల్యే రోజా

### సభాహక్కుల కమిటీకి ఫిర్యాదు



తిరుపతి: తిరుపతిలో అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదని నగరి ఎమ్మెల్యే రోజా ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి పద్మావతి అతిథిగృహంలో జరిగిన శాసనసభా హక్కుల కమిటీ సమావేశంలో ఆమె గోడు వెల్లబోసుకున్నారు. రోజా లేవనెత్తిన కొన్ని అంశాలు కమిటీ పరిధిలోకి రావని.. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని శాసనసభా హక్కుల కమిటీ ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు.

నిబంధనలను పాటించడంలో కొద్దిపాటి ఇబ్బందులు ఉన్నాయని రోజా చెప్పారని.. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అలాంటి సమస్యలను సరిచేసి భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారని కాకాణి తెలిపారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



పాడేరు : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 25 వ వర్ధంతి ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఉన్న (ఎన్టీఆర్) నందమూరి తారక రామారావు విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పూలమాల వేసి నివాళులు అర్పించారు . అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గిరిజన ప్రాంతం అంతా కూడా అభివృద్ధి చెందిందని ఆమె ఎద్దవా పలికారు. వైసీపీ అధికారంలోకి వచ్చి 19 నెలలు గడుస్తున్నప్పటికీ ఎక్కడ కూడా ఒక ఇటుక బెడ్డ వేయలేదు అన్నారు. కక్షసాధింపు చర్యలు చేపడుతున్నారే తప్పా అభివృద్ధి శూన్యం మన్నారు.

మళ్లీ అధికారంలోకి తెలుగుదేశం పార్టీ వస్తేనే తప్ప గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. వైసిపి ప్రభుత్వం ఉన్నంతసేపు ఇలాగే ఉంటుందని ఆమె అన్నారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంచిపెట్టడం జరిగింది.

ఈ కార్యక్రమానికి పాలు పర్తి .గోవిందరావు కిల్లో. వెంకటరత్నం, యువ నాయకులు కోడా వెంకట్ సురేష్ కుమార్, శివ జ్యోతి కిరణ్, సుబ్బాలక్ష్మి, చీకటి, మధు కుడి నాయుడు, రాధాకృష్ణ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనా కార్యక్రమాలు

### జిల్లా పోలీసు సూపరెంటెండెంటు అమిత్ బర్ధార్



శ్రీకాకుళం : ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా పోలీసు సూపరెంటెండెంటు అమిత్ బర్ధార్ పేర్కొన్నారు. సోమవారం ఎస్పీ కార్యాలయం వద్ద 32వ రహదారి భద్రతా మాసోత్సవాల పోస్టరును విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18 నుండి ఫిబ్రవరి 17వ తేదీ వరకు నెల రోజుల పాటు రహదారి భద్రతా మాసోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఆటో డ్రైవర్లు, ట్రక్ డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఆటో డ్రైవర్లతో సమావేశాలు నిర్వహించి వారికి రహదారి భద్రతపై అవగాహన కలిగిస్తామన్నారు. రహదారి ప్రమాదాలలో ప్రాణ నష్టం సంభవించడం దురదృష్టకరమని అన్నారు. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి వుండాలని, నిబంధనలను తప్పని సరిగా పాటించాలని అన్నారు. తద్వారా ప్రాణ నష్టాన్ని నివారించవచ్చునని తెలిపారు. అనంతరం జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో క్రైమ్ ఏఎస్పీ విఠలేశ్వర రావు, ఏఎస్పీ సోమశేఖర్, ట్రాఫిక్ డీఎస్పీ ప్రసాదరావు, ట్రాఫిక్ ఎ.స్ఐ. లక్ష్మణ్ రావు, రెడ్ క్రాస్ సంస్థ ఛైర్మన్ పి. జగన్మోహన్ రావు, ప్రజా రావాణా శాఖ డిప్యూటీ సి.టి.ఎం. జి.వరలక్ష్మి, ఆటో డ్రైవర్లు, హీరో షో రూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బోర్డు అఫ్ ఇంటర్మీడియట్, ఏపీ రికగ్నైజ్ చేసిన శంకర్ ఫౌండేషన్

విశాఖపట్నం : బోర్డు అఫ్ ఇంటర్మీడియట్ , ఏపీ రికగ్నైజ్ చేసిన శంకర్ ఫౌండేషన్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ లో, జాబ్ ఓరియెంటెడ్ MPHW ఒకేషనల్ నర్సింగ్ (స్త్రీ లు) కోర్సు, ఆప్తాల్మిక్ టెక్నీషియన్ కోర్సు (పు /స్త్రీ లు ) కు అడ్మిషన్లు జరుగుచున్నవి . అర్హత 10 వ తరగతి ఉత్తీర్ణులయిన వారు. సంవత్సరానికి ఫీజు 4,500. రెండు సంవత్సరాలు ఉత్తిర్ణులయిన వారికి ,మూడవ సంవత్సరం ఇంటర్న్షిప్ చేసినపుడు నెలకు 5000 స్టైపెండ్ ఇస్తారు. కాలేజీ అడ్రస్ శంకర్ ఫౌండేషన్ కంటి హాస్పిటల్ & ఇన్స్టిట్యూట్, నాయుడుతోట , పెందుర్తి మండలం, విశాఖపట్నం ఫోన్: 9121005933 అడ్మిషన్లకు 10 వ తరగతి ఉత్తీర్ణులయిన వారు ఒరిజినల్ సర్టిఫికెట్లు తో వెంటనే సంప్రదించండి.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనతో

# ప్రమాదాల నివారణ

### - జిల్లా కలెక్టర్ జె.నివాస్



శ్రీకాకుళం : రహదారి ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగివుండాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబరులో 32వ రహదారి భద్రతా మాసోత్సవాల పోస్టరును విడుదల చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 18 నుండి ఫిబ్రవరి 17వ తేదీ వరకు నెల రోజుల పాటు రహదారి భద్రతా మాసోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, ట్రక్ డ్రైవర్లకు ముఖ్యంగా యువతకు రహదారి భద్రతపై తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. కాలేజీలు, విద్యాసంస్థలలో విద్యార్ధులకు సైతం అవగాహన కలిగించనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఆటో డ్రైవర్లతో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో ట్రక్ డ్రైవర్లను సైతం భాగస్వాములను చేయనున్నామన్నారు. జిల్లాలో 120 కి.మీ.ల హైవే వున్నదని, రహదారి ప్రమాదాలలో ప్రాణ నష్టం జరుగకూడదని, ఇందు నిమిత్తం ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి వుండడంతో పాటు నిబంధనలను పాటించాలని అన్నారు. రవాణా శాఖ ఉప కమీషనరు డా. వి.సుందర్ మాట్లాడుతూ, ప్రతీ ఏటా రహదారి ప్రమాదాల నివారణపై నెల రోజుల పాటు రహదారి మాసోత్సవాలను నిర్వహించుకోవడం జరుగుతున్నదన్నారు. ప్రమాదాలలో జీవితాలను కోల్పోయే పరిస్థితులు రాకూడదన్నారు. ప్రజలకు రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కలిగించవలసి వుందన్నారు. ఆటో డ్రైవర్లకు, కాలేజీ విద్యార్ధులకు రహదారి భద్రతపై అవగాహన కలిగిస్తామని, డ్రైవర్లకు హెల్త్ చెక్ అప్ చేస్తామని తెలిపారు. బి.పి., షుగర్, కంటి పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జనవరి 18 నుండి ఫిబ్రవరి 17 వరకు నెల రోజుల పాటు రహదారి ప్రమాదాలపై రోజు వారీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం, లిసురక్షితమైన రహదారి మీ జీవితానికి రక్షలి అనే నినాదంతో కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. రహదారి భద్రతపై పోస్టర్లను, ఫాంఫెట్లను విడుదల చేశారు.

మొదటి పేజీ తరువాయి

## రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

పేర్కొన్నారు. రహదారుల భద్రతా మాసోత్సవాలలో అందరూ పెద్ద ఎత్తున భాగస్వాములవ్వాలన్నారు. అందరూ అవగాహన పెంచుకొని ప్రమాదాల నివారణకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ లు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలపై బ్రోచర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాజాం నియోజక వర్గం శాసన సభ్యులు కంబాల జోగులు, ఉప రవాణా కమీషనర్ రాజరత్నం, ట్రాఫిక్ ఎసిపి బాపూజి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డీజీపీపై అనుచిత వ్యాఖ్యలు సోమువీర్రాజు స్థాయికి తగదు

నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దుష్టశక్తులు ఎంతటివారైనా వదిలపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఆలయాలపై దాడులకు సంబంధించి నిష్పక్షపాతంగా విచారణ జరుగుతోందని స్పష్టం చేశారు.

కుట్ర రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన చంద్రబాబు రాష్ట్రంలో మనుగడ అసాధ్యమని తెలిసి మతి భ్రమించి వ్యవహరిస్తున్నారని మంత్రి బొత్స మండిపడ్డారు. మతాల మధ్య చిచ్చు పెట్టడమే లక్ష్యంగా టీడీపీ, బీజేపీ, జనసేనలు కలిసి కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మంచి పేరు రాకూడదనే చంద్రబాబు ఆధ్వర్యంలోని దుష్టశక్తులు మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. బీజేపీ రథయాత్రపై స్పందిస్తూ.. యాత్రలు చేసుకునే హక్కు ఎవరికైనా ఉంటుందని పేర్కొన్నారు.

## కె ఎన్ ఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన విజయవాడ రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు వంగవీటి నరేంద్ర



గాజువాక: విజయవాడ కాపునాయకులు స్వర్గీయ వంగవీటి రంగా అన్న కుమారుడు, రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ వంగవీటి. నరేంద్ర ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా కాపు ముఖ్య నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర రాజకీయాలు, కాపుల ఐక్యతపై అందరి సలహాలు సూచనలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా సోమవారం గాజువాక లో రాష్ట్ర యువ కాపునాడు సెక్రటరీ, శ్రీ కృష్ణదేవరాయ సంక్షేమ సేవా సంఘం ఉపాధ్యక్షుడు, బీ.జే.పి గాజువాక నియోజకవర్గ కన్వీనర్ డా.కరణంరెడ్డి. నరసింగరావును బిజెపి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పలు విషయాలపై చర్చించారు. అనంతరం కె ఎన్ ఆర్ ను శాలువా తో నరేంద్ర సత్కరించారు. బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అయోధ్య రామాలయానికి 25 వేలు నిధి సమర్పణ



గాజువాక: అయోధ్య రామాలయానికి 25 వేలు నిధిని గాజువాక బీజేపీ కన్వీనర్ కర్ణంరెడ్డి నరసింగరావు చేతులమీదుగా బొండా.శ్రీదేవి,యల్లాజీ లు సమర్పించారు. సోమవారం

కూర్మన్నపాలెం 86వ వార్డు భరత్నగర్ లో బీ.జే.పి నాయకులు బొండా.శ్రీదేవి, యల్లాజీ , వార్డు అధ్యక్షులు రమనరావు గార్ల ఆధ్వర్యంలో అయోధ్య శ్రీ రామజన్మభూమి ఆలయ నిర్మాణ నిధి సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా బీజేపి గాజువాక నియోజకవర్గ కన్వీనర్ డా.కరణంరెడ్డి. నరసింగరావు పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్భంగా కే.ఎన్.ఆర్ మాట్లాడుతూ అయోధ్య లో యుగ పురుషుడు, ప్రపంచ మానవాళికి ఆధర్శప్రాయుడు అయిన శ్రీరాముని భవ్యమైన నూతన రామ మందిరం నిర్మాణంకి మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేతులమీదుగా గత యేడాది ఆగష్టు 5వ తేదీన భూమి పూజ అయిందని, ఈ నెల 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా ప్రతి ఇంటికి రామ భక్తలు వస్తారని, వారికి ప్రతి పౌరుడు వారికి తోచినంత 10 రూపాయల నుండి వారి శక్తిమేరకు ధన సహాయం చేసి రామ మందిర నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. మాజీ ఉక్కు ఉద్యోగి లక్ష్మణరావు గారి దంపతులు 10,000 రూపాయల చెక్కును , బొండా.యల్లాజీ,శ్రీదేవి దంపతులు 25,000 రూపాయల చెక్కును కరణంరెడ్డి.నరసింగరావు కి అందజేసారు. ఈ కార్యక్రమంలో బీ.జే.పి జనసేన ఉమ్మడి కార్పొరేటర్ అభ్యర్ది కాధ.శ్రీను గారు, సీనియర్ నాయకులు వెన్నా.శ్రీరాం మూర్తి , ఆర్ ఎస్ ఎస్ కూర్మన్నపాలెం భస్తీ సంచాలక్ ఎం వి ఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 62వ వార్డులో పేదలకు రొట్టెలు పండ్లు పంపిణీ



ములగాడ: మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ డా.నందమూరి తారకరామారావు 25వ వర్ధంతి సంధర్భంగా పేదలకు రొట్టెలు, పండ్లును పంపిణీ చేసారు. 62వ వార్డు తెదేపా అధ్యక్షుడు మజ్జిమాలినాయుడు ఆధ్వర్యంలో 62వ వార్డు దుర్గనగర్ జీవీయంసీ స్కూల్ సమీపంలోగల తెదేపా కార్యాలయం వద్ద ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మజ్జి మాలినాయుడు ఆర్థిక సహాయంతో పేదలకు రొట్టెలు, పండ్లును వార్డు కార్పోరేటర్ అభ్యర్ధి జ ో జి బ ా బ ు చే త ు ల మీ ు ద ు గా అందజేసారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు తెదేపా అధ్యక్షుడు మజ్జి మాలినాయుడు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. ఆయన అడుగు జాడలలో మనమందరం నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు బిసి సెల్ అధ్యక్షులు మురళి, నాయకులు కొరిబిల్లిరాము, దొప్పసన్యాసిరావు, గంగాధర్, నర్సింగరావు, అప్పారావు, సి.పి.సింగ్, శ్రీను, త్రినాధ్, చందు, చిట్టి, నాగరాజు, దిలీప్, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ కుటుంబం ఆనందంగా ఉండాలి- రాష్ట్రం సుభిక్షంగా నిలవాలి

### - మనసుతో ఆలోచించే వ్యక్తి విజయసాయి రెడ్డి

### - ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి




విశాఖపట్నం : రాష్ట్రంలో ప్రతీ కుటుంబం ఆనందంగా ఉండాలని తద్వారా రాష్ట్రం సుభిక్షంగా మారుతుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి జర్నలిస్టులకు అందించిన సంక్రాంతి కానుకలను సోమవారం ఉదయం ఏయూ జిమ్నాజియం మైదానంలో ఆయన పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ మనసుతో ఆలోచిస్తూ ప్రజల సమస్యలకు పరిష్కారాలను చూపే మంచి వ్యక్తిగా విజయసాయి రెడ్డి నిలుస్తారన్నారు. విశాఖ పాత్రికేయుల కుటుంబాలలో తాను ఒక సభ్యునిగా భావించి విజయ సాయి రెడ్డిగారు ఈ సంక్రాంతి కానుకలను అందించడం జరిగిందన్నారు. ఈ కానుకల రూపంలో ఆయన పాత్రికేయులపై తనకున్న ప్రేమను చాటారన్నారు. అందరికీ తల్లిలా నిలచే విశ్వవిద్యాలయంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఆయన సూచించిన విధంగా దీనిని ఏర్పాటు చేశామన్నారు. విశాఖ నగరం అభివృద్ధి చెందితే ప్రతీ వ్యక్తి అభివృద్ధి చెందడం సాధ్యపడుతుందన్నారు. ఈ ప్రక్రియలో పాత్రికేయులు భాగస్వాములు కావాలని సూచించారు. గతంలో విశాఖ అన్నివిధాలుగా అణగదొక్కబడిందని, నేడు విశాఖ అభివృద్ధి చెందుతోందన్నారు. తూర్పు తీరానికి ఆర్ధిక రాజధానిగా విశాఖ నిలుస్తుందన్నారు. సమాజానికి అవసరమైన నిపుణతతో కూడిన విలువైన మానవ వనరులను ఆంధ్రవిశ్వవిద్యాలయం అందిస్తుందన్నారు. 98 వార్డుల పరిధిలోని ప్రతీ పాత్రికేయునికి ఈ సంక్రాంతి కానుకను అందించే విధంగా ఏర్పాట్లు చేసామన్నారు. ఇటీవల నిర్వహించిన వైఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం అయిందని, దీనికి సహకారం అందించిన పాత్రికేయులకు వీసీ కృతజ్ఞతలు తెలిపారు.

సీనియర్ పాత్రికేయులు లీడర్ పత్రిక సంపాదకులు వి.వి రమణ మూర్తి మాట్లాడుతూ కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో సైతం విజయసాయి రెడ్డిగారు పాత్రికేయులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. జర్నలిస్టుల సమస్యలపై సత్వరం స్పందిస్తూ పరిష్కారానికి ఆయన చొరవ చూపడం జరుగుతోందన్నారు. ఏయూను మహోన్నత శిఖరాలకు తీసుకువెళ్లే దిశగా వీసీ ప్రసాద రెడ్డి కృషిచేస్తున్నారన్నారు.

విజెఎఫ్ అద్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్లస్థలాల మంజూరుకు విజయసాయి రెడ్డి కృషిచేస్తున్నారన్నారు. ఇటీవల నిర్వహించిన జర్నలిస్టుల అవార్డుల కార్యక్రమానికి సైతం విజయసాయి రెడ్డి విచ్చేసి పాత్రికేయులపై తన అభిమానాన్ని చాటారన్నారు. కార్యక్రమంలో విజెఎఫ్ కార్యదర్శి చోడిశెట్టి దుర్గారావు, ఏయూ క్రీడా విభాగ సంచాలకులు ఆచార్య ఎన్.విజయమోహన్, ఏయూ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఖాన్, ఏయూ గెస్ట్ హౌస్ డీన్ టి.షారోన్ రాజు, విజయసాయి రెడ్డి మీడియా సమన్వయ అధికారి జి.రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జర్నలిస్ట్‌లకు సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. విజెఎఫ్ కార్యవర్గ సభ్యులు నాగరాజు పట్నాయకర్, దాడి రవికుమార్, గయాజ్, ఎం.ఎస్.ఆర్ ప్రసాద్, ఈశ్వర రావు,శేఖరమంత్రి తదితరులు సమన్వయం చేశారు. కార్యక్రమంలో భాగంగా స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## బీజేపీ కార్యాలయంలో
# ఇంటర్నేషనల్ స్కేటర్ ప్రియం తాటెడ్‌కు ఘన సన్మానం



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఇంటర్నేషనల్ స్కేటర్ ప్రియం తాటెడ్ ను విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మరియు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి పివిఎన్.మాధవ్ శాలు వాతో సన్మానించారు. ఈ సంద ర్భంగా పివిఎన్.మాధవ్ మాట్లా డుతూ ప్రియం తాటెడ్ అంత ర్జాతీయ స్థాయిలో స్కేటింగ్ లో భారత దేశానికే గాక విశాఖపట్నానికి కూడా వన్నె తెచ్చేలా తన ప్రతిభను ప్రదర్శిం చినందుకు అభినందనలు తెలియ జేశారు. యువకులంతా కూడా ప్రియం తాటెడ్ ను ఆద ర్శంగా తీసుకొని క్రీడలలో ప్రావీణ్యం పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ నేటికాలంలో చాలామంది యువత మొబైల్ ఫోన్ లు మరియు వీడియో గేమ్ లకు ఆకర్షితులై తమ విలువైన సమయాన్ని వృధా చేస్తున్నారని, దానికి భిన్నంగా ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన ప్రియం తాటెడ్ ను అభినందిస్తూ అందుకు పూర్తి సహకారాన్ని అందించిన తన తండ్రి మహేంద్ర తాటెడ్ ను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కెవిఎస్ఎన్.ప్రసాద్, దక్షిణ నియోజకవర్గం కన్వీనర్ కొప్పల రామ్ కుమార్, పల్లి శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వానపల్లి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి
## పేద మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ



విశాఖపట్నం : ఆంధ్రుల ఆరాధ్య దైవం, తెలుగువారి ఆత్మగౌరవం కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు,తెలుగు వారి ఉనికిని ప్రపంచానికే చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, కీ.శే. డా. నంద మూరి తారక రామారావు 25వ వర్ధంతి సంద ర్భంగా పేదలకు చీరలు పంపిణీ కార్య క్రమాన్ని సోమవారం 31 వ వార్డు మాజీ టీడీపీ కార్పొ రేటర్, సాయి పూజా ఫౌండేషన్ ఛైర్మన్ వానపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో లీలా మహల్ జంక్షన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లీలామహల్ తియేటర్ అధినేత కిన్నుబాబు, అనంత్,టీడీపీ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి నజీర్, 31 వ వార్డ్ కార్యదర్శి సారిపల్లి మహేష్, 30 వ వార్డ్ అధ్యక్షులు దోకర రమణ, 30 వ వార్డ్ టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థి పొడుగు కుమార్, 37వ వార్డ్ అధ్యక్షులు కొనాడ చిన్నా, కనకాల శ్రీనివాస్,నాగాలా తిరుమలేశు, పెద్దాడ పైడిరాజు, గుంపిన అప్పలరాజు, కోటం సెట్టి కోటేశ్వరావు, యాసిన్, ఎన్టీఆర్ అభిమానులు, పార్టీ కార్యకర్తలు,పాల్గొన్నారు.

ఈ సందర్భంగా 25 సంవత్సరాలుగా అన్నగారి వర్ధంతిని నిర్వహిస్తున్న అన్న అభి మాని కనకాల శ్రీనివాస్ కు అతిథులు చేతులు మీ సత్కరించడం జరిగింది.

# 33వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి
## విల్లూరి చిన్నతల్లి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ చేతులు మీదుగా పేద మహిళలకు చీరలు పంపిణీ



విశాఖపట్నం : 33 వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమవారం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి విల్లూరి డాక్టర్ చక్రవర్తి మరియు 33వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థిని విల్లూరి తిరుమలదేవి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించడమైనది. ఈ సందర్భంగా విల్లూరి చిన్నతల్లి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ చేతులు మీదగా వార్డులో ఉన్న 50 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం విల్లూరి మాట్లాడుతూ తెలుగువాడి పౌరు షాన్ని ఢిల్లీ గడ్డకు రుచి చూపించి ఆంధ్రుల ఆత్మగౌరవం నినాదంతో తెలుగుదేశం పార్టీ స్థాపించి తొమ్మిది నెలల్లోనే అఖండ విజయం సాధించిన మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా పదవీ భాద్యతలు చేపట్టిన మరుక్షణమే సమాజమే దేవాలయం...పేద ప్రజలే దేవుళ్లు అనే ఎజెండాతో పేదలకు కేజీ బియ్యం రెండు రూపాయిలకే రేషన్,పక్కా గ్రుహాల నిర్మాణం, జనతా వస్త్రాలతో పాటు వృద్దులకు వితంతువులకు సామాజిక ఫింఛన్ పథకం పెట్టి అమలుచేసిన సంక్షేమ పథకాల ఆద్యుడు,రైతులకు హార్స్ పవర్ విద్యుత్ రూ50-లకే ఇచ్చిన రైతు భాందవుడు,మహిళామణులకు ఆస్తిలో సగభాగం హక్కుగా ఇచ్చిన మహిళోద్ధారకుడు,ఆశ్రమ పాఠశాలలు, ఐటిడిఏలు, బడుల్లో మద్యాహ్న భోజన పథకం ప్రారంభించిన నవయుగ అంబేద్కర్,పక్కవాడికి తోడుపడవోయ్ అన్న నానుడిని నిజం చేస్తూ తెలుగుగంగ ప్రాజెక్ట్ ద్వారా తనకు జీవితాన్నిచ్చిన చెన్నై నగరానికి,మదరాసీలకు మంచినీరందించిన మహాను భావుడు, వేంకన్న సన్నిధిలో అన్నదాన వితరణను ప్రారంభించి చిన్న చిన్న గుడులకు, అర్చకులకు సహాయం చేసిన అపర రాజరాజ నరేంద్రుడు మన ఆంధ్రుల ఆరాధ్య దైవం అన్న స్వర్గీయ డా.నందమూరి తారకరామారావు 25 వ వర్ధంతికి అభిమానులు కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో ఎల్.శ్యామల, స్వాతి, రమా, ఫాతిమా, అమ్మాజీ, మాధవి, భాస్కర్, తిరుమల్‌రెడ్డి, దాసరావు, సత్య రావు, పెక్కు మంది వార్డు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సేవ ఒక పుణ్యకార్యంగా భావించే ట్రస్ట్ ప్రారంభించాం
## కేఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కందుల నాగరాజు



విశాఖపట్నం : ప్రజా సేవ ఒక పుణ్యకార్యంగా భావించే ట్రస్ట్ ప్రారంభించామని కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కందుల నాగరాజు అన్నారు. ఎప్పటిమాదిరి గానే ఈ నెలకూడా దాదాపు రెండువందల మందికి నిత్యవసరాలు పంపిణీ చేస్తున్న కార్యక్రమంలో అయన మాట్లాడుతూ ట్రస్ట్ ప్రారంభం నుంచి ఎంపిక చేసిన వృద్దులకు,పేద మహిళలకు ప్రతి నెల నిత్యావసరాలు అందిస్తున్నామని, ఇక ముందు కూడా కొనసాగిస్తామని చెప్పారు.32వ వార్డ్ ప్రజలు తనను తమ కుటుంబ సభ్యునిగా భావి స్తారని, వారి క్షేమ సమాచారాలు తనకు ఎంతో ముఖ్యమన్నారు. వార్డు ప్రజలు చూపించే అభి మానం తనను ఉక్కిరి బిక్కిరి చేస్తుందన్నారు. ప్రజాభిప్రాయం ప్రకారమే తాను వార్డు సభ్యు నిగా పోటీచేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్య క్రమంలో ట్రస్ట్ సభ్యులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 27వవార్డు టీడీపీ కార్యాలయంలో
# ఘనంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు 25వ వర్ధంతి



విశాఖపట్నం : 27వ వార్డ్ నందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 25వ వర్ధంతి సందర్భంగా వార్డులో పలు ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా శ్రీనగర్, దొండ పర్తి పాలికల వారి వీధి, మండా వారి వీధి పలు ప్రాంతాల్లో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా వార్డులో ఇన్ని ప్రాంతాల్లో నాయకులు స్వచ్ఛందంగా అన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని అన్నారు. వార్డులో ప్రతి కార్యకర్త, నాయకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు అడుగుజాడల్లో నడిచి అన్న గారు ఆశయాలు నేరవేర్చహాలగాలని అవే ఆశయాలతో ప్రస్తుతం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ నడుస్తుంది అని ఆయన అన్నారు. వార్డులో జరగబోయే జీవీఎంసీ ఎన్నికల్లో వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీచేయుచున్న గోళగాని వీరరావు బుజ్జి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అదే అన్న నందమూరి తారక రామారావు గారికి నిజమైన నివాళి అర్పించటం అని ఆయన అన్నారు. అనంతరం వార్డులో 10 మంది యువకులు ఎన్టీఆర్ రక్తదానం శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పేదలకు, వృద్ధులకు, మహిళలకు,చిన్నారులకు పండ్లు, పులిహోర, బిస్కెట్లు, రొట్టెలు,మజ్జిగ ప్యాకెట్లు, స్వీట్లు కార్పొరేటర్ అభ్యర్థి గొలగాని వీరరావు బుజ్జి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లక్మి శివ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ హేమలత,బాబీ, గంట్యాడ శంకరరావు,కోటేశ్వర రెడ్డి, గురాచారి, శంకర్ రెడ్డి, సుజాత గోవింద్, జగన్, సూరిబాబు, సుందరరావు, గురునాథ్ రావు, కనకరావు,, గంగరాజు, వెంకన్న, రవి, శివ, ఆశిష్, నాగేంద్ర, నీలరాజు, సుగుణ, సత్యవతి, అచ్చియ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సబ్బవరంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



సబ్బవరం : మండలంలో గణపతి నగర్ లో సోమవారంతెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 25వ వర్ధంతి సందర్భంగా గణపతి నగర్ గ్రామంలో గల అన్న విగ్రహానికి నివాళులు అర్పించిన తరువాత గ్రామంలో గల వితంతువులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు బండారు సత్య నారాయణ మూర్తి, బరికాన సాయినాధరావు, కరణం రాము నాయుడు, గవర అప్పారావు, బుచ్చిరాజు, రేసు పూడి రమణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు బలిరెడ్డి అప్పారావు, గ్రామ పార్టీ ప్రధాన కార్య దర్శి కర్రి శ్రీనివాసరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయ కులు కార్యకర్తలు మరియు మహిళలు పాల్గొన్నారు.

# రైతుల పోరాటానికి మద్దతుగా మహిళా బైక్ ర్యాలీ



విశాఖపట్నం :అఖిలభారత రైతు పోరాటం సమన్వయ కేంద్రం పిలుపులో భాగంగా మహిళా రైతు దివాన్ దినంగా పాటించాలన్న పిలుపులో భాగంగా రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల నూతన వ్యవసాయ చట్టాల్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మహిళా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం ఉదయం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు మహిళలు బైక్ ర్యాలీ చేపట్టారు.ర్యాలీని విశ్రాంతి ఆచార్య ఎన్ నిర్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల నేతలు మాట్లాడుతూ మన దేశ వ్యవసాయ రంగంలో 60 శాతం పైగా మహిళలు వ్యవసాయ పనులు చేస్తున్నారని, యాజమాన్య హక్కు భూమిమీద లేకపోవ డంతో హక్కు ఉన్న 12 శాతం మందిని మాత్రమే మహిళా రైతులుగా గుర్తిస్తున్నారని ఆవే దన వ్యక్తం చేశారు. ఇటువంటి సమయంలో నూతన వ్యవ సాయ చట్టాలు అమలు జరి గితే రైతులు, శ్రామిక మహిళ లుగా ఉన్నా వీరికి ఉపాధి పూర్తిగా నాశనం అవుతుందని పేర్కొన్నారు. ఈ చట్టాల వల్ల రైతులకు నష్టం చేకూర్చడం తో పాటు దేశ ఆహార భద్రతకు, సార్వభౌమాధి కారానికి విఘా తం ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. ప్రజలచే ఎన్నిక కాబడ్డ ప్రభుత్వమే ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోకపోతే ఎలా అని ప్రశ్నించారు. దేశ వ్యవసాయ రాంఘాన్ని, భవిష్యత్తు ను కావుడుకొనేందుకు రైతు ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్ .లక్ష్మీ, మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షురాలు ఎ విమల, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బి. ప్రభావతి, చైతన్య మహిళా సంఘం జిల్లా కార్యదర్శి డి. లలిత, మహిళ సంఘాల నేతలు బి పరమేశ్వరి, మణి,ఎ దేవుడమ్మ, ధక్ష్యాని తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అభినందన
## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి


ఉపాధి సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న వీసీ ప్రసాదరెడ్డి

ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగం నుంచి ఉపాధిని సాధించిన విద్యార్థులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అభినందించారు. సోమవారం ఉదయం తన కార్యాలయంలో ఐటిసి సంస్థకు ఎంపికైన ఐదుగురు విద్యార్థులు ఎం.వెంకట నాగేంద్ర, కె.నానాజి, జె.యశ్వంత్ రాజ్, ఇ.ఫణీంద్ర, కె.యశ్వంత్ సాయి చంద్రలను అభినందించారు. కార్యక్రమంలో విభాగాధిపతి సి.వి కన్నాజి రావు, బిఓఎస్ చైర్మన్ ఆచార్య పి.విశ్వనాథం, ఆచార్య జాలాది రవి, గౌరవ ప్లేస్‌మెంట్ అధికారి ఆచార్య ఎన్.సాంబశివ రావు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులను రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ సైతం అభినందించారు.

# విజయభాను

## సంపాదకీయం

## పేదల కోసమే పరిశోధనలు

1991 సెప్టెంబర్ 26న న్యూఢిల్లీలో జరిగిన సీఎస్ఐఆర్ స్వర్ణోత్సవ కార్యక్రమంలో ప్రధాని పీవీ నరసింహారావు ప్రసంగిస్తూ శాస్త్ర పరిశోధనలు పేదల కోసంసాగాలని ప్రబోధించారు. శాస్త్రవేత్తలు పరిశోధన శాలలకే పరిమితం కాకూడదని, సమాజంలోకి వచ్చి ప్రజల సమస్యలను అర్థం చేసుకోవాలని సూచించారు. దేశ అవసరాలకు అనుగుణంగా, పేదలు భరించే విధంగా సాంకేతిక ఉపకరణాలు, ఔషధాలు ఉండాలని కూడా ఆయన ఉదాహరణలతో వివరించారు. ఇందుకు మన ప్రాచీనులు తయారు చేసిన ఆయుర్వేద ఔషధాలను కూడా ఆయన ప్రస్తావించారు.

విజ్ఞాన శాస్త్ర, పారిశ్రామిక పరిశోధన మండలి (సీఎస్ఐఆర్) యాభైయ్యవ ఆవిర్భావ దినోత్సవం మన విజయాలను గర్వంగా గుర్తుచేసుకునే సందర్భం. సీఎస్ఐఆర్ ప్రపంచంలోని అతిపెద్ద 'పరిశోధన- అభివృద్ధి' సంస్థలలో ఒకటిగా మలచడంలో తోడ్పడినవారందరికీ కృతజ్ఞతలు. ఇదే సందర్భంలో ఈ సంస్థ నిర్దిష్ట విధులను నిర్వహించిందా? దేశానికి మెరుగైన సేవలందించిందా? అనేది కూడా చర్చనీయాంశం. ఈ సందర్భంగా సర్ రామస్వామి ముదలియార్‌కు, ఈ సంస్థను పాదుకొల్పి తీర్చిదిద్దిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు నివాళులు. సీఎస్ఐఆర్‌తో పాటు ఇతర పరిశోధనా సంస్థల లక్ష్యాలేమిటనే విషయమై నెహ్రూకు స్పష్టత ఉన్నది.

1947 జనవరిలో ఈ సంస్థకు పునాదిరాయి వేసిన సందర్భంలో ఆయన మార్గనిర్దేశం చేశారు. ఈ స్థలంలో వెలిసే ప్రయోగశాల దేశంలోని పేదరికాన్ని నిర్మూలించాలని ఆయన అన్నారు. నాటినుంచి ఇదేమాట అంటూనే ఉన్నాం. నెహ్రూ దార్శనికతను అమలుచేయగల సత్తా ఉన్న డాక్టర్ శాంతి స్వరూప్ భట్నాగర్ తొలిరోజుల్లో ఈ సంస్థ డైరెక్టర్‌గా ఉండేవారు. దేశవ్యాప్తంగా అనేక విజ్ఞాన పరిశోధనా మండలి పరిశోధనా కేంద్రాలను స్థాపించడం వెనుక వీరిరువురి కృషి ఉన్నది. యాభై ఏండ్లుగా దేశంలో విజ్ఞాన పరిశోధనా సంస్కృతిని పెంపొందింపజేయడంలో సీఎస్ఐఆర్ విజయవంతమైంది. సౌరశక్తి, పవనశక్తి, సముద్రశాస్త్రం, కణజీవశాస్త్రం వంటి పలురంగాలలో ఈ సంస్థ పరిశోధనలకు మార్గదర్శకత్వం వహించింది. నిష్ణాతులైన శాస్త్రవేత్తలు, సాంకేతికవేత్తలకు ఈ సంస్థ శిక్షణాలయంగా మారింది. వారు వివిధ రంగాలలో పరిశోధనలు సాగిస్తున్నారు.

భారత్ వంటి దేశంలో సాంకేతికాభివృద్ధి ఎంతో అవసరం. కానీ, ఇది ఎంతో వ్యయపూరితమైంది. ఈ సందర్భంగా ఒక ఉదంతాన్ని ప్రస్తావిస్తాను. మా జిల్లా (కరీంనగర్) కలెక్టర్ ఒక సమావేశంలో మాట్లాడుతూ సీఎస్ఐఆర్ కొన్ని జిల్లాలను దత్తత తీసుకుంటున్నదని, ఇందులో మన జిల్లాను కూడా చేర్చమని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించానని తెలిపాడు. సీఎస్ఐఆర్ చాలా ప్రఖ్యాత సంస్థ కనుక ఆ సంస్థ దత్తత జిల్లాల్లో కరీంనగర్‌ను చేర్పించాలని భావించాను. వెంటనే హైదరాబాద్ వెళ్లి నా పలుకుబడిని ఉపయోగించి మొదటి జాబితాలో ఉండేలా చేశాను. సీఎస్ఐఆర్ దత్తత తీసుకున్నందు వల్ల మా జిల్లాలో ఎంతో మార్పు కనిపిస్తుందని భావించాను. కానీ, కొన్నేండ్ల తర్వాత వెళ్లి చూస్తే ఏ మాత్రం మారిన ఛాయలు లేవు.

ఇన్నాళ్లూ మా జిల్లాలో సీఎస్ఐఆర్ చేసిందేమిటని ఆశ్చర్యం వేసింది. మీరు నిర్మించుకున్న బందీఖానాల నుంచి బయటపడవలసిందిగా, ప్రయోగశాలల నుంచి జిల్లాలకు వెళ్లవలసిందిగా నేను శాస్త్రవేత్తలను కోరుతున్నాను. దత్తత తీసుకున్న జిల్లాలు ఏమైనా మెరుగయ్యాయా? పక్క జిల్లాల కన్నా మార్పు చెందాయా? అనే నివేదిక ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. మనకు పథకాల పేర్లు నిరంతరం మార్చే అలవాటున్నది. నాడు దత్తత తీసుకున్న పథకం ఇంకా అమలులో ఉన్నదా? అందులో కరీంనగర్ జిల్లా ఉన్నదా? మా జిల్లాలో వచ్చిన మార్పు ఏమిటి? అనేది తెలపవలసిందిగా కోరుతున్నాను. నాకు కలెక్టర్‌కు తప్ప సీఎస్ఐఆర్ దత్తత తీసుకున్న విషయం మా జిల్లాలో ఎవరికీ తెలియదు. మన ప్రజా సంబంధాల నిర్వహణ ఈ విధంగా ఉన్నది. శాస్త్ర విజ్ఞానం కోట్లాది మంది ప్రజల కోసం అని నెహ్రూజీ అనేవారు. సీఎస్ఐఆర్‌లో పనిచేస్తున్న మనం ప్రజలతో ఏ విధమైన సంబంధాలు కలిగి ఉన్నామా అనేది ప్రధానం. ఒక జిల్లాను వాస్తవంగా పట్టించుకునేదెవరు? ప్రజలతో సంబంధాలు పెట్టుకునే విధానాలేమిటి? ప్రజలను అర్థం చేసుకోవడం, వారి సమస్యలను తెలుసుకోవడం ఎవరు చేస్తున్నారు? ఈ విషయాలను అర్థం చేసుకోవడానికి నేను చాలా ప్రయత్నించాను. ఇటువంటి ప్రజలతో సంబంధాలేమి ఉన్నట్టు కనిపించలేదు. నేను చెప్పేదంతా పదిహేనేండ్ల కిందటి సంగతి. ఇప్పటి పరిస్థితి ఎలా ఉందో నాకు తెలియదు. మా కరీంనగర్ జిల్లా ఎంతో అభివృద్ధి చెందింది. కానీ, సీఎస్ఐఆర్ ముద్ర మాత్రం కనిపించడం లేదు. అదే నా ఫిర్యాదు.

సీఎస్ఐఆర్‌లో ఎంతో పరిశోధన సాగుతున్నది. కానీ, అది దేశంలోని నిరుపేదల సమస్యలకు సంబంధించినదా? ఈ విషయాన్ని సీఎస్ఐఆర్ గమనంలోకి తీసుకోవలసిందిగా కోరుతున్నాను. శాస్త్రవేత్తలు ఎంతో కృషి చేస్తున్నారు. అందులో భిన్నాభిప్రాయం లేదు. కానీ, వారి కృషి ప్రజల సమస్యలకు సంబంధించినదై ఉండాలి. నేను వ్యాక్సిన్ల గురించి కొంత చెప్పదలచుకున్నాను. మనం కొన్ని వ్యాక్సిన్లను విదేశాల నుంచి కూడా దిగుమతి చేసుకుంటూ ఉంటాం. కానీ గ్రామాలకు చేరేసరికి అవి శక్తి కోల్పోతాయి. వాటిని గ్రామాలకు చేర్చేవరకు ప్రతి చోటా శీతల కేంద్రాలుండాలి. శీతల పరిస్థితులు లేకపోతే వ్యాక్సిన్లు ప్రభావం కోల్పోతాయి. ఆ కొస నుంచి ఈ కొస వరకు శీతల పరిస్థితులు ఏర్పాటుచేయాలని నాకు చెప్పకండి. మన దేశ పరిస్థితులు మీకు తెలుసు. మనం మారుమూల గ్రామాల వరకు శీతల ఉపకరణాలు ఏర్పాటుచేయలేము.

## యాత కార్పొరేషన్ డైరెక్టర్ అందిబోయిన లక్ష్మీ కు ఘన సన్మానం



గాజువాక : యాత కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన న్యాయవాది అండి బోయిన లక్ష్మి ని ఘనంగా సన్మానించారు. సోమవారం 76 వార్డు లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వార్డ్ అధ్యక్షుడైన రంభ నారాయణ మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యాత కార్పొరేషన్ డైరెక్టర్ అండి బోయిన లక్ష్మి కి శాలువ వేసి, పుష్ప గుచ్చాన్నిచ్చి చిరంజీవి, వంగల అప్పలరాజు, మహిళలు సత్కరించారు. ఈ సందర్భంగా అండిబోయిన లక్ష్మి మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళలకు 50% రిజర్వేషన్ కల్పించాలని అలాగే ఎన్నో పథకా లను మహిళల కష్టాలు తీర్చ డానికి అహర్నిశలు శ్రమిస్తు న్నారని, ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి ఒక్కరు కష్టాలు తీర్చడానికి అనేక పథకాలను ప్రారంభించారు. వాటిని అమలు చేసే ఈ ప్రక్రియలో అగ్రస్థానంలో నిలిచారని అన్నారు.

యాత కార్పొరేషన్ డైరెక్టర్ పదవి ఇచ్చినందుకు జగన్మోహన్ రెడ్డికు, విజయసాయి రెడ్డికు అలాగే ఈ పదవి రావ డానికి ముఖ్య కారకులైన గాజు వాక నియోజకవర్గ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డికు దేవన్ రెడ్డికు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అండీ బోయిన అప్పారావు, శంకర్ నారాయణ మూర్తి, వాలంటీర్లు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

### పూడిమడకలో రక్తదాన శిబిరం



అచ్యుతాపురం : పేదప్రజల ఆరాధ్యదైవం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనియమని టిడిపి నాయకులు పెర్కొన్నారు . సోమవారం మత్స్యకార గ్రామమైన పూడిమడకలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా టిడిపి నాయకులు, మాజీ సర్పంచ్ మేరుగు బాపునాయుడు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం కార్యక్రమంలో ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్ , యలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు , ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు లాలం భాస్కరరావు , టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు . అలాగే సెజ్ కాలనిలో దివ్యాంగులకు బియ్యం పంపిణి చేశారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జనపరెడ్డి నరసింగరావు , కూనిశెట్టి రమణ ,దూళి రంగనాయకులు, రాజాన నానాజీ, పొన్నమళ్ల కొండబాబు, మేరుగు వెంకటరావు , మైలపల్లి మసేనురావు, దాసరి శ్రీను, మేరుగు మహేష్, ఎరిపల్లి కోదండరావు , టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం



మధురవాడ : మహా విశాఖ 5వ వార్డు పరిధి పరదేశిపాలెంలో వార్డ్ టిడిపి కార్పొరేటర్ అభ్యర్థిని మొల్లి హేమలత ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 25వ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి జిల్లా కార్యదర్శి మొల్లీలక్ష్మణరావు హాజరై ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ తెలుగువాడి పౌరుషాన్ని ఢిల్లీ గడ్డకురుచి చూపించి, ఆంధ్రులఆత్మగౌరవం అను నినాదంతో.. తెలుగుదేశంపార్టీ స్థాపించి తొమ్మిది నెలల్లోనే అఖండ విజయం సాధించి, ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా ఉన్నారని కొనియాడారు కార్యక్రమంలో వాండ్రాశి అప్పలరాజు,5వార్డ్ అధ్యక్షులు నాగోతి సత్యనారాయణ (జపాన్), వార్డుసెక్రటరీఈగల రవి,నమ్మి శ్రీను,బోయిశ్రీను, భీమిలి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి, బి.రంగారావు, వంటా ఆకుల శ్రీను, వి.బాబులు, జోగేశ్వరపాత్రో, బోర అప్పల సూరిబాబురెడ్డి, కొండాపు రాజు, మన్యల. హను మంతు, బోర హేమలత, బోరప్రసాద్, కృష్ణవేణి, వనిత, సుజీరావు, చక్రపాణి, నాగేశ్వరరావు, సరస్వతి,చిన్నమ్మలు, తదితరులు పాల్గొన్నారు. అలాగే 7వ వార్డ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు పిల్లానరసింగరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పిల్లావెంకట్రావు, 7వవార్డు కార్పొరేటర్ అభ్యర్థి పిల్లా మంగమ్మ, నగర కార్యదర్శి నాగోతి సూర్యప్రకాశ్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీనాగోతి శివాజీ,వార్డు సెక్రటరీ కానూరు అచ్యుతరావు, పిల్లా రాంబాబు, పిల్లారాము,కొల్లి చిరంజీవి, పోతనబుజ్జి, నోడగలభవాని తదితరులుపాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.టీడీపీ 7వవార్డు కార్పొరేటర్ అభ్యర్థి పిల్లా మంగమ్మ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, రొట్టెలుఎన్టీఆర్ జ్ఞాపకార్థం పంపిణీ చేశారు. అనంతరం పిల్లా వెంకట్రావు, పిల్లా నర్సింగరావు మాట్లాడుతూ 300లకు పైగా సినిమాలు తీసి,తెలుగు వారి గుండెల్లో దేవుని రూపాన్ని ప్రతిష్టించిన మహానేత అని అన్నారు.

## ఎన్టీఆర్ సేవలు మరువలేనివి



ములగాడ: మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారకరామారావు రాష్ట్రప్రజలకు అందించిన సేవలు మరువలేవని 61వ వార్డు తెదేపా అద్యక్షుడు మజ్జిసోమేష్ పేర్కొన్నారు. సోమవారం 61వ వార్డులో మల్కాపురం ప్రధాన రహదారి వద్ద ఎన్టీఆర్ 25వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తేదేపా శ్రేణులు ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వార్డు తెదేపా అధ్యక్షుడు మజ్జిసోమేష్, జింక్ ఆంజినేయస్వామి ఆలయ మాజీ ట్రస్టీ కాకిపోలిరెడ్డి, వార్డు తెదేపా కార్పోరేటర్ అభ్యర్థి సర్వసిద్ది శ్రీలక్ష్మిలు మాట్లాడుతూ తెదేపాను స్థాపించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బడుగు, బలహీనవర్గాలకు అనేక సంక్షేమ పథకాలను అందించి తెలుగువాడి హృదయాలలో కొలువైన చిరస్మరనీయుడు ఎన్టీఆర్ అని ఆయన సేవలను కొనియాడారు. ఆయన తెలుగువారికి చేసిన మేలు తెలుగు ప్రజలెన్నటికీ మరువలేరని అన్నారు. ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు ఉరుకూటి నర్శింగరావు, చింతలపూడి సత్యన్నారాయణ, ఆటో నర్శింగ్, మహిళా నేత మజ్జి శ్యామల, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గజపతినగరంలో ఘనంగా
## ముత్యమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం



ముత్యమాంబ అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

చోడవరం : మండలంలోని గజపతినగరం గ్రామ ప్రజల ఆరాధ్య దైవం ముత్య మాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి తెల్లవారుజాము నుండి పసుపు కుంకుమలు, ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ మహోత్సవం సందర్భంగా అమ్మవారిని వివిధ ఆభరణాలు, పూలతో అలంకరించారు.

సాయంత్రం తీర్థ మహోత్సవం లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి.

అలాగే ఆలయం వద్ద పోతురాజు బాబు విగ్రహం వద్ద కనీ శెట్టి సుబ్బారావు ఆర్థిక సహకారంతో రేకుల షెడ్డు ను ఏర్పాటు చేశారు. స్థానిక పెద్దలు, గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించి పూజలు జరిపారు.

### గ్రామ సభ తీర్మానాల
## కాపీల కోసం దరఖాస్తు



దరఖాస్తు చేస్తున్న దృశ్యం

నాతవరం : నాతవరం మండలం సరుగుడు పంచాయతీ పరిధిలో పది గ్రామాలకు చెందిన గిరిజనులు కొయ్యూరు మండలంలో విలీనం చేయాలని చేసిన గ్రామసభ తీర్మానాలకు సంబంధించిన కాపీలను తమకు అందజేయాలని గిరిమిత్ర సేవా సంఘం కార్యదర్శి గంగరాజు సోమవారం నాతవరం ఎంపిడిఒ యాదగిరేశ్వర రావుని మండల పరిషత్ కార్యాలయంలో కలిసి సమాచార హక్కు చట్టం ప్రకారం గ్రామ సభ తీర్మానాలు అందజేయాలని కోరారు. అలాగే కేవి శరభవరం గ్రామ పంచాయితీ పరిధిలో మూడు గ్రామాలకు చెందిన గిరిజనులు కూడా కొయ్యూరు మండలంలో విలీనం చేయాలని గ్రామ సభలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఆ కాపీలను కూడా తమకు అందజేయాలని గంగరాజు విజ్ఞప్తి చేశారు.

## 16 ఏళ్ల గిరిజనుల కలను సాకారం చేసిన అరకు ఎంపీ మాధవి



గిరిజనులకు మైగ్రేషన్ సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎంపీ మాధవి

కొయ్యూరు : 16 ఏళ్ల నుంచి ఇబ్బందులు పడుతున్న గిరిజనుల కష్టాలను అరకు ఎంపి గొడ్డేటి మాధవి తీర్చారు. వివరాల్లోకి వెళితే ఆరు నెలల క్రితం అరకు ఎంపి దృష్టికి 16 సంవత్సరాల క్రితం కొయ్యూరు, చింతపల్లి మండలాల్లో నివసిస్తున్న సుమారు 40 గిరిజన కుటుంబాలని ఆనాటి ప్రభుత్వం కొన్ని కారణాల చేత వారిని వారి స్వస్థలాల నుంచి తరలించడం జరిగిందని ఎంపికి వివరించారు. అప్పుడు వారందరూ వలసగా జీవనాధారం కోసం గొలుగొండ మండలం యర్రవరం పంచాయతీ పరిధిలోని డొంకడ గ్రామానికి వెళ్లి అక్కడ నివసిస్తున్నారని ఎంపికి తెలిపారు. వారందరూ గొలుగొండ మండలానికి 16 సంవత్సరాల క్రితమే వచ్చి నివాసమున్నప్పటికీ, ఇప్పటివరకు వారికి మైగ్రేషన్ సర్టిఫికెట్ రాలేదు, దాని కారణంగా వారి పిల్లలకు కులదృవీకరణ పత్రం పొందలేక ప్రభుత్వ పథకాలకి దూరంగా ఉన్నారని, వారి పిల్లలు మైగ్రేషన్, కులదృవీకరణ పత్రాలు లేక ప్రభుత్వ ఉద్యోగులకు నోచుకోలేకపోయారన్న విషయాన్ని ఎంపికి తెలియేశారు. వారి సమస్యలు విన్న అనంతరం వారందరికీ మైగ్రేషన్ సర్టిఫికెట్ ఇప్పించే బాధ్యత తనదని ఎంపీ హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆరు నెలలు తిరిగేలోపే ఆ 40పేద గిరిజన కుటుంబాలకు మైగ్రేషన్ సర్టిఫికెట్ అందజేయాలనే లక్ష్యంతో కృషించారు. ఈ మేరకు కొయ్యూరు మండలం ఎంపి స్వగ్రామమైన శరభన్నపాలెం గ్రామంలో వారందరికీ మైగ్రేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు. 16 సంవత్సరాలుగా కార్యాలయాల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేకుండా పోయిందని, కానీ కీర్తిశేషులు కామ్రేడ్ గొడ్డేటి దేముడు వారసురాలుగా అదే పోరాట స్ఫూర్తితో మా సమస్యలు విన్నవించుకున్నా అనంతరం ఎంతో పట్టుదలతో ఆరు నెలలు తిరగకముందే ఇచ్చిన మాట ప్రకారం సర్టిఫికెట్స్ అందజేసినందుకు ఎంపీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇదేవిధంగా మరింత మందికి అండగా నిలవాలని లబ్ధిదారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపి భర్త కె.శివప్రసాద్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సారే ఊరేగింపు



అనకాపల్లి : ఉత్తరాంధ్ర ప్రసిద్ధి గాంచిన వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల మహోత్సవంలో భాగంగా సోమవారం వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల ఆలయం వద్ద నుండి పురవీధుల్లో సారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సారే ఊరేగింపు కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలు హాజరై పలు రకాల పిండి వంటలు తయారు చేసి, అమ్మవారికి నైవేద్యంగా పెట్టారు. ఈసారి ఊరేగింపు కార్యక్రమాన్ని డాక్టర్ జి రామ్మూర్తి. డి.ఎస్.పి. పి శ్రీనివాసరావు.83 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి జాజుల రమేష్ లక్ష్మి ప్రసన్న. 83 వ వార్డు టీడీపీ కార్పొరేట్ అభ్యర్థిని శంకర్ల పద్మలత ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో...

ఆలయ అధ్యక్షులు. మద్దాల కూర్మా రావు. కార్యదర్శి జెట్టి శ్రీనివాసరావు. కోశాధికారి వాకాడ కృష్ణమోహన్. గౌరీ పరమేశ్వరుల ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తాణాంలో ఘనంగా ఎన్టీఅర్ వర్ధంతి




పరవాడ : పరవాడ మండలము తానం గ్రామంలో సోమవారము ఎన్టీఆర్ 25 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. సందర్భంగా కీ.శే.నందమూరి తారక రామారావు విగ్రహనికి అనకా పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకట రమణ, మాజీ సర్పంచ్ పైల రామారావు, పైలా మధు, రొంగలి గోపాల కృష్ణ తదితరులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

అనంతరము వక్తలు మాట్లడుతూ బడుగు, బల హిన వర్గాల అశాజ్యోతి ఎన్టీ రామారావు అని అన్నారు. పేద ప్రజలుకు కూడు, గూడు, గుడ్డ కల్పించిన ఘనత ఎన్టీఅర్ కే దక్కింది అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఎల్ నాయుడు, జి.సింహాచలం నాయుడు, కె.రమేష్, అర్.అప్పారావు, అర్.సతీష్, పి.శ్రీరామూర్తి, పి.అప్పారావు, ఇ.కన్నా, జి.ముత్యాలు, రాజు, సన్యాశినాయుడు మరియు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల ఆత్మగౌరవం ఎన్టీఆర్



అచ్యుతాపురం : తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానీయుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని టీడీపీ నాయకులు అన్నారు. సోమవారం మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడకలో ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి టిడిపి నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ ఉమ్మిడి కాసులమ్మ అప్పారావు, మాజీ ఎంపిటీసీ మేరుగు చినరాజులు, వాసుపల్లి అప్పారావు, ధోని కాసుబాబు, ఉమ్మిడి జగన్, ఎరిపల్లి కృష్ణ, ఉమ్మిడి సత్తిబాబు, అప్పన్న, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చోడవరంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

## - టిడిపి కార్యాలయంలో ఘన నివాళి - గంధవరం లో పేదలకు వస్త్రాలు పంపిణీ



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు, టిడిపి నాయకులు

చోడవరం : చోడవరం పట్టణంలోని టిడిపి కార్యాలయంతో పాటు మండలం లోని పలు గ్రామాల్లో టిడిపి వ్యవ స్థాపకుడు, దివంగత నేత స్వర్గీయ ఎన్టీ రామారావు 25వ వర్ధంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొని తెలుగు జాతికి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ ఘన నివాళి అర్పించారు. గంధవరం లో పేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు. వెంకన్నపాలెం, కండిపల్లి , లక్ష్మీపురం, తదితర గ్రామాలలో ఎన్టీఆర్ విగ్రహానికి స్థానిక టిడిపి నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బత్తుల తాతయ్య బాబు, షుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ మల్లు నాయుడు, పెదబాబు, పూతి కోటేశ్వరరావు, మాజీ జడ్పిటిసి సభ్యులు కనీ శెట్టి మత్స్య రాజు, మండల పార్టీ అధ్యక్షులు నాగ గంగాధర్, మాజీ వైస్ ఎంపీపీ భూతనాధ కుమార్, సిరి సోళ్ల సత్య రావు, ముడుసు గోవిందా, వేగి శ్రీనివాసరావు, దొడ్డి కిషోర్, ఏడు వాక లక్ష్మణ్ కుమార్, పల్లా అర్జున్, మజ్జి గౌరీ శంకర్, జెట్టి మాణిక్యం, లక్ష్మణరావు, చిన్న ఇతర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



గంధవరం లో పేదలకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కె ఎస్ ఎం ఎస్ రాజు తదితరులు.

# జీవీఎంసీ 2వ వార్డు లో ఇళ్ల పట్టాల పంపిణీ



భీమునిపట్నం : జీవీఎంసీ 2వ వార్డు చిల్ల పేట గ్రామం లో వై సి పి 2వ వార్డు అభ్యర్థిని శిల్లా సరళా రాణి కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పేద వారికి ఇళ్ల పట్టాల పంపిణీ నిర్వహించారు.ఈ సందర్భంగా శిల్లా సరళా రాణి మాట్లాడతూ వై యస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర ద్వారా 3648 కిలో మీటర్లు పాటు సుధీర్ఘ పాదయాత్ర చేస్తూ... పేద వారి కష్టాలను చూస్తూ 2019 ఎన్నికల ప్రణాళికలో పొందుపరిచిన హామీని నిలబెట్టు కుంటూ సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్ష 75 వేల ఇళ్ళు పట్టాలను పంపిణీ చేస్తూ ఇల్లు లేని ప్రతీ పేద వాడికి అండగా నిలవాలని , ప్రతీ పేద వాడి సొంత ఇంటి కలను నిర వేర్చలనే మంచి ఉద్దేశం తో సోమవారం ఇళ్ల పట్టాల పంపిణీ చేయడం జరిగింది అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిల్ల భాస్కర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు వెంకట్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు హరి కిరణ్ రెడ్డి, చిల్ల బాబాయ్ రెడ్డి సీనియర్ నాయకులు చిప్పాడ వెంకటేష్ , సర గడ శివాంజనేయులు, చిల్ల శేఖర్ రెడ్డి, చిప్పాడ వెంకటేష్ , సర గడ శివా రెడ్డి, చిల్ల సూర్య నరసయ్య రెడ్డి ,చిల్ల గణేష్ , సీరపు రాంబాబు సర గడ నాగి రెడ్డి, దల్లి అప్పల రెడ్డి, సచవాలయ సిబ్బంది, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాణ్యత లేని నాడు నేడు పనులు పరిశీలించిన సీపీఎం నాయకులు



అనంతగిరి : గుమ్మ పంచాయతీ చెరుకుబిడ్డ పాఠశాలలో నాడు నేడు పనులు అస్తవ్యస్తంగా మారింది. పాఠశాల విద్యా కమిటీ ఇచ్చిన సమచారం మేరకు ఆదివారం సీపీఎం పార్టీ నాయకుడు మాజీ ఎమ్పీటిసి సభ్యులు దీసరి గంగరాజు మండల కార్యదర్శి కె, మోస్య తో కలిసి చెరుకు బిడ్డ పాఠశాల నాడు నేడు పనులు పరిశీలించారు. పాఠ శాల విద్యా కమిటీ చైర్మన్ దేముడు కమిటీ సభ్యులు మాట్లాడుతూ పాఠశాల విద్యా కమిటీ,చైర్మేన్ కు గాను సభ్యులమయిన మాకు తెలియకుండా ఇంజనీరింగ్ అధికారులు మాస్టర్ కోటేశ్వరరావు కుమ్మక్కై ప్రభుత్వం నుండి వచ్చిన నిధులను ఇష్టానుసారంగా ఖర్చు చేశారని అందుకే ఇప్పటికి పనులు పూర్తి చేయలేదని అన్నారు ఈ విషయాన్ని ఎంఈవో దృష్టి కి ఎన్ని సార్లు తెలియపరిచినా పట్టించుకోలేదని తెలిపారు. స్కూల్ ప్రారంభం అయితే మా పిల్లలు కూర్చుని చదువు కొనే అవకాశం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు సీపీఎం జడ్పీటీసీ అభ్యర్థి దీసరి గంగరాజు మాట్లాడుతూ నాడు నేడు పనులు పరిశీలించమని పనులు పూర్తి చెయ్యకుండానే 12 లక్షలు విత్ డ్రా చేశారని ఈ సమస్య పై పాడేరు ఐటిడిఏ పిఓ కి ఫిర్యాదు చేస్తామని చెప్పారు వెంటనే అధికారులు స్పందించి విచారణ జరిపి బాధ్యులైన ఇంజనీరింగ్ అధికారులు, మరియు ఉపాధ్యాయుడు పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అప్పన్న హుండీ లెక్కింపు

## 1 కోటి 67 లక్షల 8 వేల ఆదాయం

సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి హుండీ లెక్కింపు కార్యక్రమం సోమవరం ఆలయ ఈఓ వి.త్రినాథ్ రావు ఆధ్వర్యంలో చేపట్టారు. భక్తులు స్వామికి 31 రోజులకు గాను నగదు రూపం లో 1కోటి 67 లక్షల8వేల రూపాయలు సమర్పించ గా బంగారం 124.430 గ్రాములు వెండి 11 కేజీ ల 320 గ్రాములు సమర్పించారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అధి కారులు స్వచ్ఛంద సేవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# అన్నవరం లో గ్రాండ్ గా

# 'సోలో బ్రతుకే సో బెటర్' సక్సెస్ మీట్



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం స్థానిక రాఘవేంద్ర రెసిడెన్సీ నందు "సోలో బ్రతుకే సో బెటర్" మూవీ సక్సెస్ మీట్ స్నేహితులు,బంధువులు మరియు అన్నవరం శ్రీకృష్ణదేవరాయల సంఘం వారి సమక్షంలో ఘనంగా నిర్వహిం చారు. అయితే సినిమా డైరెక్టర్ తూర్పు గోదావరి జిల్లా తుని మండలం ఎన్.సురవరం గ్రామానికి చెందిన వాడు కావడం వల్ల జిల్లా వాసులు పరిసర ప్రాంత ప్రజలకు ఈ సక్సెస్ మీట్ ఆనందాన్ని ఇచ్చింది. ఈ సక్సెస్ మీట్ ను డైరెక్టర్ మిత్రులైన శివ,శ్రీకృష్ణదేవరాయ సంక్షేమ సంఘం యుత్ సహాయంతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా డైరెక్టర్ సుబ్బు తో కేక్ కట్ చేయించారు. అనంతరం అభిమానులు గజమాలతో స్నేహితులు, అభిమానులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సుబ్బు మాట్లాడుతూ నేను ఎన్నో వ్యయ ప్రయాసాలు పడి ఈ స్థాయికి వచ్చాను అని,నేను ఈ స్థాయికి రావడానికి సహకరించిన మిత్రులకు, అభిమానులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు.యువత అందరూ కష్ట పడతే మంచి మార్గాన్ని అనుసరించి ఉన్నత స్థానానికి చేరుకుంటారని డైరెక్టర్ సుబ్బు తెలిపారు. ఈ కార్యక్రమంలో...

డైరెక్టర్ సుబ్బు స్నేహితులు శివ, మార్నీడి.మనోజ్, బాలకృష్ణ, కడలి.ఈశ్వరి ఫ్యామిలీ సభ్యులు మరియు చింతపల్లి. అర్జున్, మామిడాల. లోకేష్,శ్రీకృష్ణదేవరాయ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు పట్టాలు పంపిణీ



అనకాపల్లి : నిరుపేదలైన అర్హులందరికీ ఇళ్లులు మంజూరు చేస్తామని పట్టణ వైఎస్ఆర్‌సిపీ అద్యక్షులు మందపాటి జానకిరామరాజు తెలిపారు. పట్టణంలోని 82, 83 వార్డులలో పరిధిలోని 1, 5 సచివాలాయాల్లో సోమవారం పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎమ్మెల్యే అమర్‌నాధ్ సహకరాంతో పట్టణ జీవీఎంసీ పరిధిలో ఉన్న నిరుపేదలందరికీ ఇళ్లులు అందిస్తామన్నారు. పార్టీ నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు పరుస్తామన్నారు. ఎవరికైనా పట్టాలు రాకపోతే ధరఖాస్తు చేసుకున్న 90 రోజుల్లో స్థలాలు మంజూరు చేస్తామని తెలియజేసారు. 82 వార్డు, 83 వార్డు పరిధిలో 560 మందికి పట్టాలు పంపిణీ చేసారు. జోనల్ కమీషనర్ శ్రీరామమూర్తి 82 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్ది మందపాటిసునీత, 83 వ వార్డు కార్పొరేటర్ అబ్యర్ది జాజుల ప్రసన్న లక్ష్మి, టిపీఆర్‌వో రమేష్ వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



### అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

కొయ్యూరు : కొయ్యూరు మండలం నుంచి అక్రమంగా తరలిస్తున్న అటవీ టేకు కలపను అటవీశాఖ సిబ్బంది బాలరం కిష్టారం అటవీ చెక్ పోస్ట్ వద్ద పట్టుకున్నారు. కేడీపేట సమీపంలో గల నల్లగొండ అటవి ఫారెస్ట్ నుంచి తరలిస్తున్నట్లు ముందస్తు సమాచారం మేరకు సిబ్బంది సుమారు రెండు లక్షల రూపాయల విలువైన టేకు కలపను ఏపి31టిడబ్ల్యూఒ 5199 బలెరో వాహనంలో నర్సీపట్నం తరలిస్తుండగా మాటువేసి కలపతో గల వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని గొలుగొండ అటవీ సెక్షన్ అధికారి లక్ష్మణరావు తెలిపారు. సమగ్ర విచారణ చేపడతామని అధికారి తెలిపారు.వాహనాన్ని గొలుగొండ తరలించినట్లు లక్ష్మణరావు తెలిపారు.

# మధురవాడలో ఎన్టీఆర్ కి ఘన నివాళి



మధురవాడ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 25 వ వర్ధంతిని పురస్కరించుకొని మధురవాడలో సోమవారం టీడీపీ పార్టీ నాయకులూ ఘనంగా నివాళ్లర్పించారు. కార్యక్రమంలో భాగంగా 6 వ వార్డ్ పరిధి పీఎంపాలెం క్రికెట్ స్టేడియం సమీపంలో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద వార్డ్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు, ఈ సందర్భంగా దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేతగ అభివర్ణించారు.జిల్లా ఉపాధ్యక్షుడు గొల్లంగి ఆనందబాబు మాట్లాడుతూ రాష్ట్ర ఉన్నతకి ఎన్టీఆర్ ఎంతో కృషిచేశారని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అమలుపరచిన పథకాలు ఎనలేనివన్నారు. ఈ కార్యక్రమంలో పోలి శెట్టి నాగేశ్వరరావు, పోతిన ప్రసాద్, గొట్టిముక్కల వేణు, రెడ్డి సత్యనారాయణ, పిళ్ళా వెంకటేష్, బలరాం, గిరి, సర్వదేవుళ్ల, తదితర నాయకులూ పాల్గొన్నారు.



కీర్తిశేషులు నందమూరి తారక రామారావు 25వ వర్ధంతి సందర్భంగా సోమవారం 31వ వార్డు డాబా గార్డెన్స్ తెలుగుదేశం కార్యా లయంలో 31 వ వార్డు తెలుగుదేశం కార్పొరేటర్ అభ్యర్థి దొడ్డి బాపు ఆనంద్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మూర్తి, నవీన్, భవాని, కృష్ణ, బబ్లు, కిషోర్ కరీం,ప్రసాద్, సత్యనారాయణ, వజీర్ తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# పశ్చిమలో ఘనంగా నందమూరి తారక రామారావు ఇరవై అయిదవ వర్ధంతి వేడుకలు





గోపాలపట్నం : విశ్వ విఖ్యాత నట సార్వభౌమునిగా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి గా ఆడపడుచులకు అన్నగా బడుగు బలహీన వర్గాలకు ఆరాధ్య దేవునిగా కీర్తింపబడిన స్వర్గీయ నందమూరి తారక రామారావు 25 వ వర్ధంతి కార్యక్రమాన్ని పశ్చిమ నియోజకవర్గంలో 89 91 92 వార్డులలో ఘనంగా నిర్వహించారు. 89 వ వార్డులో వార్డు కార్పొరేటర్ అభ్యర్థి దాడి వెంకట రమేష్ ఆధ్వర్యంలో 100 మంది పేదలకు బియ్యం పంపిణీ చేశారు అలాగే 92 వ వార్డు పరిధి పద్మనాభ నగర్ ఎస్సీ బీసీ కాలనీ సేవా మిత్ర ఆధ్వర్యంలో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమానికి కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సాములు ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు 91వవార్డు వార్డులో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు పాల్గొని స్వర్గీయ నందమూరి తారకరామారావు కి ఘనంగా నివాళులు అర్పించారు.



## అయోధ్య రామ మందిర నిర్మాణానికి
# ఎమ్మెల్యే కన్నబాబురాజు విరాళం



అచ్యుతాపురం : అయోధ్య రామ మందిర నిర్మాణానికి యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు (కన్నబాబురాజు) భారీ విరాళం సమర్పించారు.

సోమవారం ఎమ్మెల్యే కన్నబాబురాజు, డీసీసీబి చైర్మన్ యు సుకుమార వర్మ (తేజ) ఎమ్మెల్యే నివాసంలో మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సమక్షములో శ్రీ రామ జన్మభూమి తీర్ద్ ట్రస్ట్ కి ఆర్ఎస్ఎస్ సంబాగ్ ప్రచారక్ పి జనార్దన్, జి.సంఘ్ చాలాక్ ఏ.వి.రెడ్డి నాయుడు ద్వారా 5 లక్షల రూపాయల చెక్ ను అందజేశారు.

# ఘనంగా ఎన్టీఆర్ 25వ వర్ధంతి వేడుకలు



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు నందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద స్వర్గీయ నందమూరి.తారకరామారావు వర్ధంతి సందర్భంగా అన్నవరం తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తల ఆధ్వర్యంలో సోమవారం ఎన్టీఆర్ 25వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బడుగు,బలహీన వర్గాలకు ఆయన చేసిన అనేకమైన సంక్షేమ కార్యక్రమాలను గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రాజాల. చిట్టిబాబు,సరమర్ల. మధుబాబు, కడుపుకట్ల.కృష్ణ, గంగా ధర్, అమలాపురం. సత్తిబాబు,ఆవాల.ప్రసాద్, పంచదార్ల. సత్తిబాబు,సిద్దా. బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు
### ఈనెల 21 వరకు గడువు పొడిగింపు

చోడవరం : చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ఈనెల 21 వరకు గడువును పొడిగిస్తున్నట్లు ప్రభుత్వం నుంచి ప్రకటన విడుదల అయినట్లు చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రవికుమార్ సోమవారం తెలిపారు. రిజిస్ట్రేషన్ మరియు వెబ్ ఆప్షన్లకు ఏపీ ప్రభుత్వం గడువును పెంచిందని విద్యార్థిని విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.2020 - 21 విద్యా సంవత్సరానికి చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరేందుకు ఆసక్తిగలవారు మరిన్ని వివరాలకు అడ్మిషన్ కోఆర్డినేటర్ మొబైల్ నెంబర్ 7032709838 సంప్రదించాలని తెలిపారు.

## పి.బోనంగి రామాలయ నిర్మాణానికి విరాళాలు సేకరణ



పరవాడ : పరవాడ మండలము పి.బోనంగి పంచాయితీలో రామాలయ నిర్మాణానికి విరాళాలు సేకరించారు.అర్ యస్ యస్ కార్యకర్తల అద్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో బండారు రాజశేఖర్ మాట్లడుతూ రామాలయ నిర్మాణానికి ప్రతిఒక్కరు తమ వంతు సహకరించాలనీ కోరారు.ఈకార్యక్రమంలో భక్తులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మదర్ చారిటబుల్ ట్రస్ట్ కి విరాళం



సబ్బవరం : సబ్బవరంవాసి సందీప్ రెడీమేడ్ గార్మెంట్స్ ఓనర్ తెలుగుదేశం పార్టీ నాయకులు అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీ పల్లా తాతారావు స్థానిక మదర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కి 11.111 రూపాయలను విరాళంగా సంస్థ చేస్తున్న స్వచ్ఛంద సేవలకు గాను విరామలమును అందించారు.ఈ నగదును త్వరలో ప్రారంవించబోయే కుట్టుమిషన్ ఉచిత శిక్షణా కింద్రానికి ఉపయోగిస్తామని చైర్మన్ డాక్టర్ వి..సత్య గంగ రాజు పేర్కొన్నారు ఈ కార్య క్రమం లో డైరెక్టర్స్ పీ శ్రీనువాసరావు సూర్యనారాయణ పరిపాలనా అదికారి ప్.చైతన్య చిట్టమ్మ రమేష్ లక్ష్మి శ్రీను మాస్టారు ట్రస్ట్ సభ్యలు పాల్గొన్నారు.

# రూరల్ జిల్లాలోని నర్సీపట్నం వారికి ప్రాధాన్యత
## పది ఎకరాల్లో ఇళ్ల స్థలాలు లేఅవుట్ వేశాము



నర్సీపట్నం : ఇళ్ల స్థలాల పంపిణీ విషయంలో జిల్లాలోని నర్సీపట్నం కు ప్రాధాన్యత ఇచ్చామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు, హౌసింగ్ అధికారులు, సహకారంతో సకాలంలో జోగినాదునిపాలెం లో ఐదెకరాల్లో.... బైపురెడ్డి పాలెం వద్ద టిడ్కో గృహాలకు అనుకోని 10 ఎకరాల్లో లే అవుట్లను సిద్ధం చేసి సుమారు 753 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. జగనన్న కాలనీలు పేరుతో రానున్న కాలంలో ప్రజలు స్వేచ్ఛగా, స్వతంత్రంగా, హాయిగా జీవించగలిగే నిర్మించే కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టడం అభినందనీయమన్నారు .ఇటువంటి ప్రభుత్వంలో ఎమ్మెల్యే గా పని చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహాన్ని పొందారు.

## ప్రీస్కూల్ ట్రైనింగ్ శిక్షణ తరగతులు



మాట్లాడుతున్న సిడిపిఒ రమణి

గొలుగొండ : నర్సీపట్నం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ప్రీ స్కూల్ ట్రైనింగ్ శిక్షణ తరగతులు సోమవారం గొలుగొండ మండలంలో నిర్వహించారు. ఈ ట్రైనింగ్లో అంగన్వాడీ టీచర్స్, మహిళ పోలీస్లకు మండల పరిధిలోని శిక్షణ ఇచ్చారు. 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఈ ట్రైనింగ్ అన్ని మండలంలో ఐదు రోజుల పాటుసూపర్వైజర్లకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

# ఆనందపురంలో ఎన్టిఆర్ వర్ధంతి

భీమునిపట్నం : మాజీ ముఖ్యమంత్రి నటసార్వభౌమ, పద్మ శ్రీ స్వర్గీయ నందమూరి తారక రామారావు, 25వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళర్పించారు. గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉన్నవారందరికీ ఫ్రూట్స్ పాలు రొట్టెలు పంపిణీ చేశారు. ఆనందపురం మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరాడ నాగభూషణ రావు, మాజీ ఎంపిపి కొరాడ రాజబాబు లు మాట్లాడుతూ....

తెలుగుప్రజల ఆరాధ్యదైవం, పద్మ శ్రీ స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు ఈ, కార్యక్రమంలోపార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## 24 కేజీల గంజాయి పట్టివేత



మాకవరపాలెం : కారులో అక్రమంగా తరలిస్తున్న 24 కేజీల గంజాయిని పట్టుకున్నామని మాకవరపాలెం ఎస్సై కరక రాము తెలిపారు. తన సిబ్బందితో కలిసి రాచపల్లి జంక్షన్ వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా జి.కోడూరు నుంచి రాచపల్లి వస్తున్న కారును ఆపి తనిఖీ చేయగా అందులో 24 కేజీల గంజాయి లభ్యమైందన్నారు. గంజాయితో ప్రమేయం ఉన్న కోటవురట్ల మండలం చౌడువాడ గ్రామానికి చెందిన కుప్పిలి అచ్యుతరావు(40)లను పట్టుకొని అరెస్టు చేశామని తెలిపారు.

# మళ్ళా లైన్స్ టీమ్ కు సత్కారం



ములగాడ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ఉత్తరాంధ్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వైస్సార్ కప్ క్రికెట్ పోటీల్లో ఫైనల్ మ్యాచ్ లో రన్నరప్ గా నిలిచిన విశాఖ పశ్చిమ నియోజకవర్గం మళ్ళా లైన్స్ జట్టు క్రీడాకారులను ఘనంగా సత్కరించారు. 63, 40 వార్డుల కార్పొరేటర్ అభ్యర్థులు పిలక రామ్మోహన్ రెడ్డి, గుండపు నాగేశ్వరరావుల అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు డాక్టర్ మళ్ళా విజయప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని మళ్ళా లైన్స్ టీం అందరికీ ఘనంగా సన్మానం చేశారు. అలాగే సంక్రాంతి పండుగ సందర్భంగా వడ్డాది హరి, విష్ణు ఆధ్వర్యంలో జరిగిన విన్ బాల్ టోర్నమెంట్ లో ఫైనల్ మ్యాచ్లో రన్నర్, విన్నర్ గా, గెలు పొందిన టిం లకు డాక్టర్ మళ్ళా విజయప్రసాద్ చేతులు మీదగా బహుమతులు అందజేయడం జరిగింది. సోమవారం న్యూ 40వ వార్డు సింధియా షిఫియార్డ్ కాలనీ లలితకళా మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమ వైకాపా ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మళ్ళా విజయ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి కనబర్చాలని కోరారు. వైస్సార్ కప్ పోటీలో రన్నర్ గా నిల్చిన మళ్ళా లైన్స్ టీమ్ ను ఆయన అభినందించారు.



ఈ కార్యక్రమంలో షిప్ యార్డ్ సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ సుశీల్ కుమార్, 60 వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పీవీ సురేష్, 60 వ వార్డు జనసేన అభ్యర్థి చంద్రమౌళి, షిఫియార్డ్ వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చంటిబాబు, వి గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# భీమాతో కూడిన జనసేనపార్టీ క్రీయాశీల సభ్యత్వ నమోదు



గాజువాక : జన సైనికులకు, వీరమహిళలకు, వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు జనసేనాని కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రారంభించిన రు. 5 లక్షల రూపాయల జీవిత భీమా, రూ.50,000/- రూపాయల ప్రమాద భీమాతో కూడిన జనసేన పార్టీ క్రియా శీలక సభ్యత్వం నమోదు (3వ ఫేస్ లో ) కార్యక్రమాన్ని నిర్వహించారు. గాజువాక నియోజకవర్గంలో 65వవార్డు జనసేన బీజేపీ ఉమ్మడి కార్పొరేట్ అభ్యర్థిని రెయ్యి రత్న ఆధ్వర్యంలో గాజువాక జనసేన పార్టీ ఇంచార్జి కోన తాతారావు జనసేన పార్టీ సీనియర్ నాయకులు గడసాల అప్పారావు లతో కలిసి సోమవారం క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రెయ్యిరత్న మాట్లాడుతూ ఈ అవకాశాన్ని జన సైనికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన గాజువాక కార్పొరేట్ అభ్యర్థులు, జనసేన 65వవార్డు కమిటీ సభ్యులు సడే రామారావు,మజ్జి వాసు,పేటకంశెట్టిసన్యాసినాయుడు, దినేష్ కుమార్,సీరంరమేష్,హరిబాబు,జగదీష్ ,సత్యం,కంబల సాయి ,రాజా,తిలక్ ,బద్రి,శ్రీను సతీష్ ,సందీప్,జయదేవ, నవీన్ తదితర జనసైనికులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## నరసాపురంలో ఎడ్లపందాలు విజేతలకు

# ఎమ్మెల్యే ధర్మశ్రీ చేతుల మీదగా బహుమతులు అందజేత

చోడవరం : మండలంలోని నర్సాపురం గ్రామంలో మరిడిమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వహించిన ఎడ్ల బండి పరుగు పందాలు విజేతలకు స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చేతుల మీదగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు వైసిపి నాయకులు శరగడం సిమ్మి నాయుడు, ఏడువాక సత్యారావు, మారిశెట్టి శ్రీకాంత్, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఎడ్ల బండి పరుగు పందాలు విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

# ఎమ్మెల్యేకు గజమాలతో సన్మానం

## అధికారులకు ఎమ్మెల్యే అందించిన సహకారం



నర్సీపట్నం : హౌసింగ్ పట్టాల పంపిణీ విషయంలో అధికారులకు ఎమ్మెల్యే సహకరించినందుకు కృతజ్ఞతగా నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ కనకారావు కృతజ్ఞతతో భారీ గజమాలతో సన్మానం చేయించారు. మాజీ కౌన్సిలర్ స్వామి నాయుడు, చిన్న బాబు తో పాటు రేవు రాధాకృష్ణ రాజేష్ తో పాటు మరికొంత మంది వైఎస్సార్ సీపీ నాయకులు సంయుక్తంగా సన్మానం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధి కారులు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే దిశగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. కొన్ని సందర్భాల్లో తాను వేచి ఉండినప్పటికీ మంచి గా ప్రజలకు అధికారులు సహకరిస్తున్నా రన్నారు. జోగునాదుని పాలెం వద్ద ఉన్న లేఅవుట్ నుండి ప్రధాన రహదారికి అనుసంధానం గా, తప్పనిసరిగా 30 అడుగుల రోడ్డు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు, తాసిల్దార్కు, హౌసింగ్ డి ఈ కి ఆయన సూచించారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



నర్సీపట్నం : రాష్ట్ర రాజకీయలనే కాకుండా దేశ రాజకీయలనే ప్రభావితం చేసిన మహానేత,సంక్షేమ పథకాల సృష్టికర్త, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు అని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అన్నారు. 25 వ వర్థంతి సందర్భంగా నర్సీపట్నం ఎన్టీఆర్ మినీ స్టేడియం లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ... దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ప్రజలందరూ హృదయాల్లో నిలిచారని ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచిం చారు, రాష్ట ప్రధానకార్యదర్శి చింతకాయల విజయ్, చింతకాయల రాజేష్, మాజీ ఎంపీపీ , పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి సుకల రమణమ్మ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుజాతికి, తెలుగుభాషకు

# దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్

*- ఎన్టిఆర్ అడుగు జాడల్లో సేవా చేసుకుంటా - సనపలవరప్రసాద్*

*-50వ వార్డులో ఎన్.టీ.ఆర్ 25వ వర్ధంతి వేడుకలు*





మాధవధార : తెలుగుజాతికీ, తెలుగుభాషకూ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని 50వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి సనపల వరప్రసాద్ అన్నారు.ఎన్.టీ.ఆర్ 25వ వర్ధంతి సందర్భంగా 50వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి సనపల.వరప్రసాద్ ఆధ్వర్యంలో వార్డు ముఖ్య నాయకులు సమక్షంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా బిర్లా జాతీయ రహదారి వద్దనున్న ఎన్.టీ.ఆర్ విగ్రహానికి వరప్రసాద్ ఆయన చేతుల మీదుగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అతని నివాసం వద్ద వరప్రసాద్ అతని సొంత నిధులతో వార్డులో పేద మహిళలకు చీరలు పంపిణి చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ ఎన్.టి.రామారావు 1982 మార్చి 29న తెలుగుదేశం పేరుతో ఒక రాజకీయ పార్టీని స్థాపించి రాజకీయ రంగప్రవేశం చేశారని అన్నారు.పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ఏకచ్ఛత్రాధిపత్యానికి తెరదించుతూ అధికారాన్ని కైవసం చేసుకున్నారని,ఆ తరువాత మూడు దఫాలుగా 7 సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా పనిచేసి,అప్పటి వరకు అత్యధిక కాలం పనిచేసిన ముఖ్యమంత్రిగా ఆయన నిలిచారని అన్నారు. 'మరణంలేని జననం ఆయనిది","అలుపెరగని గమనం ఆయనిది", "అంతేలేని పయనం ఆయనిది" జనవరి 18, 1996 న ఈ భువి నుండీ దివికేగారు అప్పటి నుండీ ప్రతీ సంవత్సరం ఇదే రోజున ప్రతీ ఏడాది ఆ మహనీయుడుని స్మరించుకోవటం జరుగుతుందని వరప్రసాద్ అన్నారు. స్త్రీలకు ఆస్తిలో వాటా ఉండాలని చట్టం తెచ్చిన ఘనత రామారావుదే నని,బలహీన వర్గాలకు లక్షలాదిగా ఇళ్ళు కట్టించిన గొప్పతనం అతనుకు దక్కింది.రెండు రూపాయలకే కిలో బియ్యం వాగ్దానం చేసి, ఎన్నో ఆర్థిక ఇబ్బందులకు ఓర్చి, తన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారు.తెలుగుగంగ ప్రాజెక్టులో పట్టుబట్టి రాయలసీమ సాగునీటి అంశాన్ని చేర్చిన ఘనత కూడా ఎన్టీఆర్దే.ఎన్టీఆర్ పేరిట సినిమా ప్రముఖులకు జీవిత కాలంలో చేసిన సేవకు గుర్తింపుగా ఎన్టీఆర్ జాతీయ పురస్కారాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 1996 లో నెలకొల్పిందని కొనియాడారు.వార్డులో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని,ఎన్.టి.ఆర్ స్ఫూర్తితో నడుచుకుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో సనపల.రామచంద్రరావు, కంచారాన.వరదరాజు, వార్డు మహిళా అధ్యక్షులు పైడి.పుణ్యవతి,తెలుగు యువత అధ్యక్షులు మదన్ మోహన్ రాజ్, మధు, మణికంఠ,కంచరాన.అజయ్,నాగన్న,రంధి.ఈశ్వరరావు,గ్యాస్ నాయుడు, రామకృష్ణ, అల్లు.శంకర్,యల్లబిల్లి.లక్ష్మి,కనక,ప్రమీల రావు,పెంటకోట.రామరాజు,పెంటకోట వెంకట్రావు, పెంటకోట.శ్రీను, ఓంబాబు,అరుణ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భీమిలి లో ఎన్ టి ఆర్ వర్ధంతి



భీమునిపట్నం : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, పద్మశ్రీ డా.నందమూరి తారక రామారావు 25వ వర్ధంతి సందర్భంగా భీమిలి జోన్. మూడవ వార్డు మరియు నాల్గవ వార్డు టి డి పి నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భీమిలి పార్టీ కార్యాలయం నుండి బైక్ ర్యాలీని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు మరియు నాల్గవవార్డు కార్పోరేటర్ అభ్యర్థి గరికిన కింగ్ ప్రారంభిం చారు. ముందుగా బ్యాంకు కోలనీలో ఉన్న నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం భీమిలి చిన్న బజార్ జంక్షన్ లో ఉన్న విగ్రహానికి గంటా నూకరాజు గజమాలతో నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ చేసారు.అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ 300 లకు పైగా సినిమాలు తీసి, తెలుగు వారి గుండెల్లో దేవుని రూపాన్ని ప్రతిష్టించిన మహానేత అన్న నందమూరి తారకరామారావు అని అన్నారు. తెలుగు వారికి దేశ రాజకీయాల్లో సముచితమైన స్థానం లభించింది ఒక్క ఎన్.టి.ఆర్ తోనే అన్నారు.అలాంటి నేత మన తెలుగు వారిగా పుట్టడం మన అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి డివిజన్ ఉపాధ్య క్షులు మారోజు సంజీవకుమార్, యోగీశ్వరరావు, తెలుగు యువత కార్యదర్శి కంచెర్ల కామేష్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ చురకల రమణ, మారోజు సత్యవరప్రసాద్, నాల్గవవార్డు అధ్య క్షులు పాసి నర్సింగరావు, కాసరపు నాగరాజు, మారోజు సంజీవ కుమార్, అప్పలనాయుడు, ఎల్లాజి, కొక్కిరి అప్పన్న, వియ్యపు పోతురాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 25వ వర్ధంతి వేడుకలు



ములగాడ : పారిశ్రామికప్రాంతంలోని మల్కాపురం, శ్రీహరిపురంలలో తెదేపా శ్రేణుల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, తెదేపా వ్యవస్థాపకుడు, స్వర్గీయ పద్మశ్రీ డా. నందమూరి తారకరామారావు 25వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్ర పటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సోమవారం నిర్వహించిన ఈ వేడుకలలో పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే పి.గణబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువాడి ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టుపెట్టినతరుణంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి ఢిల్లీలో తెలుగోడి సత్తాను చాటిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఒక ప్రక్క సినీ ప్రపంచానికి రారాజుగా వెలుగుతూ రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో పార్టీ పెట్టి కూడు..గూడు....గుడ్డ అన్న నినాదంతో 9నెలలోనే ముఖ్యమంత్రి పిఠాన్ని అధిష్టించి, పేదవాడికి అనేక పథకాలు ద్వారా కూడు, గూడు, గుడ్డ కల్పించిన మహోన్నతవ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. సమాజమే దేవాలయం...ప్రజలే దేవుళ్ళు అన్న ఎన్టీఆర్ తెలుగు ప్రజలున్నంత వరకు ఎన్టీఆర్ గొప్పతనం, చేసిన సేవలు చరిత్రలో మిగిలిపోతాయన్నారు. అటువంటి మహనీయుడు ఎన్టీఆర్ అశయ సాధనకు మనమంతా కృషి చేయాలని, ఆయన అడుగుజాడలలో నడవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికప్రాంత నాయకులు మజ్జిసోమేష్, జోజిబాబు, కాకిపోలిరెడ్డి, జయశంకర్, ఆది, మజ్జి మాలినాయుడు, టియన్టియుసి నాయకులు కార్యకర్తలు, మహిళానేతలు సర్వసిద్ది శ్రీలక్ష్మి, మజ్జిశ్యామల తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో వేక్సినేషన్ ప్రక్రియను పరిశీలించిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం :- కార్పోరేషన్ పరిధిలో జరుగుచున్న కోవిడ్ వేక్సినేషన్ ప్రక్రియను జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన, అదనపు కమిషనర్ తో కలసి 18వ వార్డు పరిధి చిన్నవాల్తేరులో గల పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఆరోగ్య కేంద్రపు వైద్యాధికారితో మాట్లాడుతూ కేంద్రంలో ఎంతమంది కోవిడ్ వేక్సినేషన్ వేయించు కున్నారని వాకబు చేసారు. వేక్సినేషన్ శాతాన్ని పెంచాలని అందుకు గాను వార్డు వాలంటీరుల సహాయం తీసుకొని సంబందిత వర్గాల వారికి అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు.

వేక్సినేషన్ కేంద్రాలలో విద్యుత్, మంచి నీటి సరఫరా మొదలగు మౌళిక సదుపాయాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని వేక్సినేషన్ కేంద్ర ప్రత్యేకాధికారి రత్నరాజును ఆదేశించారు. ఈ పరిశీలనలో జివిఎంసి అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు, వేక్సినేషన్ కేంద్ర ప్రత్యేకాధికారి రత్నరాజు, వేక్సినేషన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్.పి.ఠాగూర్

## క్యాలెండర్లు, డైరీలు ఆవిష్కరించిన సీఎం జగన్

అమరావతి: రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు సోమవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల క్యాలెండర్లను, డైరీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీపీఆర్టీయూ(ఆంధ్రప్రదేశ్ ప్రొగ్రసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్) అధ్యక్షుడు ఎం కృష్ణయ్య, ఇతర సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# కోర్టు కేసులకు కౌంటర్లు త్వరగా ఇవ్వాలి!!

### విఎంఆర్డిఏ అదనపు మెట్రోపాలిటన్ కమిషనర్ మనజీర్ జిలానీ సామూన్; ఐఏఎస్



విశాఖపట్నం : వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయం లో ఎస్టేట్ విభాగం, ప్రణాళిక విభాగం , పరిపాలనా విభాగం మరియు వికెపిసిపిఐఆర్ లకు సంబంధించి హైకోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులను సమీక్షించిన అదనపు మెట్రోపాలిటన్ కమిషనర్ మనజీర్ జిలానీ సామూన్ ఐఏఎస్; ఇప్పటివరకు కౌంటర్లు దాఖలు కానటువంటి కేసులకు సత్వరం కౌంటర్లు దాఖలు పరిచేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రణాళిక విభాగంకి సంబంధించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పై సమీక్షించి త్వరతగతిన డిస్పోజ్ చేయుటకై తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

ఈ సమీక్ష లో కార్యదర్శి గణేష్ కుమార్, ఎస్టేట్ అధికారి లక్ష్మణ మూర్తి, భూసేకరణాధికారి శ్రీమతి తారకేశ్వరి, ప్లానింగ్ అధికారి సాయిబాబా, మనీషా త్రిపాఠి, లీగల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.



రాజ్యసభ సభ్యులు, వైయస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి విజయసాయిరెడ్డిని కలిసి పెందుర్తి నియోజకవర్గ సమస్యలు మరియు అభివృద్ధి పనుల పై చర్చించిన ఎమ్మెల్యే అధీప్‌రాజ్

# వినియోగదారుల సంక్షేమమే విద్యుత్ సంస్థల లక్ష్యం

## బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో ఏపీఈఆర్సీ ఛైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జున రెడ్డి






విశాఖపట్టణం : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 2021-22 ఆర్థిక సంవత్సరానికిగాను వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ వినియోగదారుల బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ సోమవారం విశాఖపట్నం గురుద్వారా దరి ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ప్రారంభమైంది. బుధవారం వరకు విశాఖపట్నం ప్రధాన కేంద్రంగా జరిగే ఈ వీడియో కాన్ఫెరెన్స్ రాష్ట్రంలోని అన్ని విద్యుత్ సర్కిల్, డివిజన్ కార్యాలయాల ద్వారా ఆన్ లైన్ లో నిర్వహిస్తున్నారు. ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జున రెడ్డి, సభ్యులు రాకూర్ రామ్ సింగ్ అధ్వర్యంలో బుధవారం వరకు విశాఖపట్నం నుంచి ప్రతి రోజు అన్ని డిస్కంలకు సంబంధించిన సూచనలు / అభ్యంతరాలు / అభిప్రాయాలను అభ్యంతరదారుల నుంచి వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని విద్యుత్ సర్కిల్, డివిజన్ కార్యాలయాల నుంచి స్వీకరిస్తారు. సోమవారం జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో చైర్మన్ జస్టిస్ సి. వి. నాగార్జునరెడ్డి ప్రారంభోపన్యాసం చేశారు. కరోనా (COVID-19) మహమ్మారిని దృష్టిలో ఉంచుకొని వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా మూడు విద్యుత్ పంపిణీ సంస్థల (ఏపీఈపీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్, ఏపీఎస్పీడీసీఎల్) కు సంబంధించిన బహిరంగ విచారణలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విశాఖపట్నం నుంచే జరుగుతాయని స్పష్టం చేశారు. వినియోగదారుల ప్రయోజనాలను కాపాడుతూ, విద్యుత్ సంస్థల ఆర్థిక శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని సమతూకం ఉండేలా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి నిర్ణయాలను తీసుకొంటుందని పేర్కొన్నారు. 2019-20 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ వినియోగదారుల విస్తృత ప్రయోజనాల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి తీసుకున్న నిర్ణయాలను ఆయన వివరించారు. 2020-21 ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ సేకరణ ప్రణాళికలో పీపీఏలు (పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లు) లేని విద్యుత్ ప్లాంట్లను చేర్చలేదని, అటువంటి విద్యుత్ ప్లాంట్ల నుంచి కమీషన్ విద్యుత్ కొనుగోళ్లను ప్రత్యేక ఆదేశాల ద్వారా అనుమతించడం వల్ల డిస్కంలకు దాదాపుగా రూ.200 కోట్లు ఆదా అయ్యిందన్నారు. కోవిడ్ నేపథ్యంలో వినియోగదారులు మార్చి, ఏప్రిల్ 2020లలో వినియోగించిన మేరకు చెల్లించవలసిన చార్జీల గడువు తేదీని జూన్ 2020 వరకు పొడిగించడం ద్వారా చార్జీలపై డిలేయిడ్ పేమెంట్ సర్ ఛార్జి (డిపిఎస్) మినహాయింపు లభించిందని పేర్కొన్నారు. డిస్కంల సేవల్లో పవర్ సప్లై నాణ్యత, నిరంతర సరఫరాలలో పారదర్శకతను పెంపొందించడానికి వారు సాధించిన స్టాండర్డ్ ఆఫ్ పెర్ఫార్మన్సెస్ (SOP) లను కమిషన్ వెబ్ సైట్ లో వారం క్రితమే ఉంచామని తెలిపారు. వినియోగదారుల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని శ్రీ



దామోదరం సంజీవయ్య ధర్మల్ విద్యుత్ కేంద్రం (SDSTPS), 400 మెగావాట్ల తలారిచెరువు సోలార్ ప్లాంట్ మరియు రాయలసీమ ధర్మల్ పవర్ ప్లాంట్-IV (RTPP-IV)ల యొక్క విద్యుత్ రేట్లను నిర్ధారించామన్నారు. 2014-15, 2016-17, 2017-18 2018-19 ఆర్థిక సంవత్సరాలకు గానూ డిస్కంలు సమర్పించిన అసలు విద్యుత్ కొనుగోలు ఖర్చును వినియోగదారులపై వీలైనంత తక్కువ భారం ఉండేటట్లుగా ఆమోదించడమైందని వివరించారు. రెగ్యులేషన్ 4 ఆఫ్ 2013 కు విరుద్ధంగా రైతుల నుంచి వసూలు చేసిన ట్రాన్స్ఫార్మర్ ఖర్చులను కమిషన్ ఆదేశాల మేరకు డిస్కంలు రైతులకు తిరిగి ఇచ్చాయని చెప్పారు. విద్యుత్ చార్జీలపై వినియోగదారులకు అవగాహన కల్పించడానికి కమిషన్ ఆదేశాల ప్రకారం డిస్కంలు తెలుగు భాషలో చిన్న పుస్తకాలు ప్రచురించి అందుబాటులోకి తీసుకొచ్చాయని తెలిపారు. విద్యుత్ బిల్లులో ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వివరాలను వినియోగదారుల సౌకర్యార్థం పొందుపరిచామని పేర్కొన్నారు. అవినీతిని నియంత్రించడానికి డిస్కంల యొక్క అన్ని కార్యాలయాలలో ఫిర్యాదు పెట్టెలను ఏర్పాటు చేయించామన్నారు. దీర్ఘకాలంగా కొంతమంది కలెక్టర్ల వద్ద పెండింగ్లో ఉన్న ఫైళ్ళను త్వరగా పరిష్కరించాలని వారికి ఆదేశాలు ఇవ్వడం ద్వారా విద్యుత్ టవర్లు మరియు లైన్ల వల్ల నష్టపోయిన రైతులు సహేతుకమైన పరిహారాన్ని పొందే అవకాశం కలిగిందన్నారు. సిక్ ఇండస్ట్రీ పునరుద్ధరణ కోసం కనీస చార్జీల వసూళ్లకు సంబంధించి హేతుబద్ధీకరణ విధానాలను రూపొందించామని వివరించారు. కమిషన్ దృష్టికి వచ్చిన ఎలక్ట్రికల్ యాక్సిడెంట్ బాధితులకు రెగ్యులేషన్ 2 ఆఫ్ 2017 ప్రకారం సత్వర పరిహారం అందేటట్లుగా చర్యలు తీసుకున్నామని చెప్పారు.

53మంది అభ్యంతరదారులు తమ అభ్యంతరాలు, సూచనలు, అభిప్రాయాలను తెలియచేసేందుకు ఈ సందర్భంగా నమోదు చేసుకున్నారని ఈ మూడు రోజులు వారి నుంచి అభ్యంతరాలను స్వీకరిస్తామని తెలిపారు.విద్యుత్ పంపిణీ సంస్థల సిఎండిలు నాగలక్ష్మి. ఎస్(ఏపీఈపీడీసీఎల్), హెచ్.హరనాధరావు(ఏపీఎస్పీడీసీఎల్) , జె.పద్మజనార్దనరెడ్డి(ఏపీసిపిడిసిఎల్) తమ సంస్థల ప్రతిపాదనలను ఈ సందర్భంగా చదివి వినిపించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ముందుగా నమోదు చేసుకున్న వారిలో కొంతమంది మరియు ఇతరులు మొత్తం 24 మంది వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని తమ అభ్యంతరాలను, సూచనలను, అభిప్రాయాలను తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఏపి ఈ ఆర్సీ సెక్రటరీ సి.రామకృష్ణ, ఇంధనశాఖ డిప్యూటీ సెక్రటరీ బి.ఏ.వి.పి.కుమార్ రెడ్డి, విద్యుత్ పంపిణి సంస్థల డైరెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బుధవారం వరకు ఉదయం 10.30 గంటల నుండి ఒంటి గంట వరకు, రెండు గంటల నుండి సాయంత్రం 4.30 వరకు జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని విద్యుత్ వినియోగదారులు http://www.eliveevents.com/apercpublichear-ing/ లింకు ద్వా రా ప్రత్యక్ష ప్రసారం ( లైవ్ స్ట్రీమింగ్) పొందవచ్చు .

# దేశ ప్రధానికి రైతులు మనుషుల్లాగే కనిపించడం లేదా?

### రాష్ట్ర కాంగ్రెస్ మహిళా అద్యక్షురాలు పేడాడ రమణికుమారి



కంచరపాలెం : దేశ ప్రధానికి రైతులు మనుషుల్లాగే కనిపించడంలేదా అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ మహిళా అద్యక్షురాలు పేడాడ రమణికుమారి నిలదీశారు.ఈ మేరకు ఆమె పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ కరోనా వాక్సిన్ ప్రారంభోత్సవంలో గురజాడ అప్పారావు దేశమంటే మట్టికాదోయ్ అన్న వాక్యాలకు మోడీ కి అర్థం తెలుసా అని ఘాటుగా ప్రశ్నించారు. మైక్ ముందు ప్రజలను మభ్యపెట్టేవిధంగా నటించడం మోడీకే చెల్లిందని దుయ్యబట్టారు. రెండునెలలుగా అన్నదాతలు రోడ్లపై చలికి వణుకుతూ తిండి,నిద్ర లెక్కచెయ్యకుండా ఆందోళన చేస్తుంటే పాలకులకు అన్నదాతలు మనుషుల్లాగే కనిపించలేదన్నారు.రైతువ్యతిరేక బిల్లులను తక్షణమే రద్దు చెయ్యాలని,అన్నదాతలను మోసగించకుండా మోడీ తన నిజాయితీని నిరూపించుకోవాలని రమణి కుమారి డిమాండ్ చేసారు.కేవలం పది,పదిహేను మంది కార్పొరేట్ల మిత్రులకు లాభం చేకూర్చడం కోసం కోట్లాది మంది అన్నదాతలను మోసంచేయవద్దని విజ్ఞప్తి చేసారు.ఊకదంపుడు ప్రసంగాలతో ప్రజలను మభ్యపెట్టడం మోడీకి వెన్నతో పెట్టిన విద్యన్నారు.సుప్రీం కోర్ట్ విధించిన స్టే వల్ల రైతులకు ఎటువంటి ఉపయోగం లేదన్నారు. బీజేపీ పాలనలో దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు ఇక్కట్ల పాలయ్యారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతువ్యతిరేక బిల్లులను సమూలంగా రద్దుచేస్తామని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన విషయాన్నీ రమణి కుమారి గుర్తుచేశారు. ప్రజలకు మంచిచేసేది కాంగ్రెస్ మాత్రమేనని,రైతులకు కాంగ్రెస్ ఎప్పుడూ అండగా ఉంటుందని రమణికుమారి హామీ ఇచ్చారు.

# దేశంలో రికవరీలు 50 రెట్లు

## వెల్లడించిన కేంద్ర ఆరోగ్యశాఖ



ఢిల్లీ: దేశంలో ప్రస్తుతం ఉన్న క్రియాశీల కేసుల కంటే రికవరీలు 50 రెట్లు ఎక్కువగా ఉన్నట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ సోమవారం తెలిపింది. కరోనాను ఎదుర్కోవడంలో ఇదొక మైలురాయిగా వారు అభివర్ణించారు. సోమవారం క్రియాశీల కేసులు 2లక్షల ఎనిమిదివేలు ఉండగా, రికవరీలు కోటీ రెండు లక్షల 11వేలు ఉన్నట్లు వారు వెల్లడించారు. దీంతో భారత్‌లో కొవిడ్-19 రికవరీ రేటు 96.59శాతానికి చేరింది. గడచిన 24 గంటల్లో 13,788 పాజిటివ్ కేసులు నమోదవ్వగా, 14,457 రికవరీలున్నాయి. దేశంలో కరోనా పాజిటివ్ కేసులు, మరణాల్లో స్థిరమైన క్షీణత నమోదవుతున్నట్లు కేంద్రం వెల్లడించింది. సుమారు ఎనిమిది నెలల తర్వాత 150కన్నా తక్కువ (145) మరణాలు నమోదైనట్లు వారు పేర్కొన్నారు. గడచిన 24 గంటల్లో 7 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎక్కువ (71.70 శాతం) రికవరీలు నమోదయ్యాయని వారు తెలిపారు. రికవరీల్లో కేరళ (4,408) మొదటిస్థానంలో ఉండగా, మహారాష్ట్ర (2,342), కర్ణాటక (855) తర్వాతి స్థానాల్లో ఉన్నాయన్నారు. 76శాతం పాజిటివ్ కేసులు ఆరు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నమోదవుతున్నాయన్నారు. పాజిటివ్ కేసుల్లో కేరళ (5,005) మొదటి స్థానంలో ఉండగా, మహారాష్ట్ర (3,081), కర్ణాటక (745) కేసులతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. కరోనా మరణాల్లో మహారాష్ట్ర ఎక్కువగా 50 మరణాలు నమోదు చేసింది.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com